## 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

స్వరా?ంధ్ర విజన్ 2047 లక్ష్య సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా స్వీకరించి పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ పనితీరును తెలిపే ప్రత్యేక సూచికలను (ఇండికేటర్లు) సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | గురువారం | 25-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:339 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### అనంత్‌నాగ్ సీఆర్‌పీఎఫ్ క్యాంపులో
## చిరుత కలకలం

- అనంత్‌నాగ్ సీఆర్‌పీఎఫ్ క్యాంపులోకి చొరబడ్డ చిరుత
- హెడ్ కానిస్టేబుల్ కమలేశ్వర్ కుమార్‌కు గాయాలు
- చిరుతను సురక్షితంగా తరలించేందుకు వన్యప్రాణి శాఖ చర్యలు

డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో ఇవాళ ఉదయం ఓ చిరుత సీఆర్‌పీఎఫ్ క్యాంపులోకి చొరబడటం తీవ్ర కలకలం సృష్టించింది. కాప్రాన్ ప్రాంతంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ శిబిరంలోకి వచ్చిన చిరుత ఒక్కసారిగా సిబ్బందిని భయాందోళనకు గురిచేసింది. ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ కమలేశ్వర్ కుమార్‌పై చిరుత దాడి చేయడంతో ఆయన గాయపడ్డారు.

### కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి
# రానివ్వం

### ఇక బీఆర్ఎస్ గతమే... భవిష్యత్తు కాంగ్రెస్ మాత్రమే



- కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీద నుంచి చెబుతున్నానని సవాల్
- బీఆర్ఎస్ గతం కాంగ్రెస్ భవిష్యత్తు అన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ నన్ను జైలుకు పంపించి నా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని వ్యాఖ్య
- నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

“ కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీద నుంచి ఒక మాట చెబుతున్నానని, తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు కేసీఆర్ సహ కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వనని, ఇదే తన శపథమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానివ్వనని, ఇదే తన సవాల్ అన్నారు.

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
ఇక బీఆర్ఎస్ గతమేనని, భవిష్యత్తు కాంగ్రెస్ మాత్రమే అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 80కి పైగా సీట్లు సాధిస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగి 153 అయితే 100కు పైగా స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. “రాసిపెట్టుకోండి. రెండోసారి కాంగ్రెస్ పాలనను తీసుకువస్తాం. ఇదే నా సవాల్” అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. పదేళ్లలో కేసీఆర్ ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదని ముఖ్యమంత్రి విమర్శించారు.కేసీఆర్ తనను జైలుకు పంపించాడని, తన కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తనపై విమర్శలు చేస్తూ తోలు తీస్తానని హెచ్చరించారని, కానీ మా సర్పంచ్‌లు చింతమడకలో మిమ్మల్ని చీరి చింతాకు కడతారని హెచ్చరించారు. కేంద్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, తెలంగాణ సాధించిన అని చెప్పుకునే వ్యక్తిగా ఇలాంటి మాటలు మాట్లాడవచ్చా అని నిలదీశారు.మేం మాట్లాడాలనుకుంటే చాలా మాట్లాడుతామని, కానీ మర్యాద ఉండదని ఊరుకుంటున్నామని అన్నారు.

### కేటీఆర్ వ్యాఖ్యలను ఆయన
## విజ్ఞతకే వదిలేస్తున్నాం

- కేటీఆర్ తనను దురాషేలాడారన్న పోచారం
- రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని కితాబు



హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనను దురాషేలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయన తండ్రి కేసీఆర్ కంటే తాను ఐదేళ్లు పెద్ద అని... ఆయన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతోందని కితాబునిచ్చారు.

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఏఐతో
## మాస్ కాపీయింగ్

- షర్టు బటన్లలో అమర్చిన మైక్రో స్కానర్లతో ప్రశ్నాపత్రం స్కాన్
- ఏఐ టెక్నాలజీ ద్వారా బయట నుంచే సమాధానాలు పంపినట్లు గుర్తింపు




హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (నాన్-టీచింగ్) పోస్టుల నియామక రాత పరీక్షలో హైటెక్ కాపీయింగ్ ఘటన కలకలం రేపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు అభ్యర్థులను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు.




### హెచ్-1బీ వీసాల లాటరీ
## విధానానికి స్వస్తి

- అధిక వేతనం, నైపుణ్యాలకే వీసాల్లో ప్రాధాన్యం అంటున్న ట్రంప్ సర్కార్
- 2026 ఫిబ్రవరి 27 నుంచి కొత్త నిబంధనల అమలు
- భారత యువ ప్రొఫెషనల్స్‌కు కఠిన నిబంధనలు

న్యూఢిల్లీ,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
అమెరికాలో హెచ్-1బీ వర్క్ వీసా విధానాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పూర్తిగా మార్చేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, నైపుణ్యం, అధిక వేతనాల ఆధారంగా వీసాలు కేటాయించే ‘వెయిటెడ్ సెలక్షన్’ విధానాన్ని ప్రవేశపెట్టనుంది.

### ఆరావళి మైనింగ్‌పై
## వెనక్కి తగ్గిన కేంద్రం

- ఆరావళి పర్వతాల్లో కొత్త మైనింగ్ లీజులపై పూర్తి నిషేధం విధించిన కేంద్రం

డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
ఆరావళి పర్వత శ్రేణుల పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర?యం తీసుకుంది. ఈ పర్వత శ్రేణిలో కొత్తగా ఎలాంటి మైనింగ్ లీజులు మంజూరు చేయవద్దని పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.



## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లో డ్రగ్స్ పెడ్లింగ్ ముఠా అరెస్ట్
- డ్రగ్స్ విక్రయంలో మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కీలక పాత్ర
- డార్క్ వెబ్, క్రిప్టోకరెన్సీ ద్వారా లావాదేవీలు

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల వ్యాపారం మరోసారి కలకలం రేపింది. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ , చిక్కడపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు, ఒక వినియోగదారుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో ఒక మహిళా టెక్కీ ఉండటం సంచలనంగా మారింది. వీరంతా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందినవారిగా గుర్తించారు.





### ఏపీలో ఈ నెలాఖరు నుంచి
## సమగ్ర కుటుంబ సర్వే

- సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రయోజనాల అమలు కోసం సమగ్ర కుటుంబ సర్వే
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- సర్వే నిర్వహణ బాధ్యతలను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అప్పగింత

అమరావతి,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందించే ప్రయోజనాల అమలు కోసం ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ఈ సర్వే ద్వారా కుటుంబాలు, పౌరుల వివరాలను సమగ్రంగా సేకరించి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోనున్నారు.

### కారు గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే
## 4 వేల స్థానాల్లో గెలిచాం

- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే రేవంత్ రెడ్డికి వణుకు అన్న హరీశ్ రావు
- పంచాయతీ ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి ప్రచారం చేశారన్న హరీశ్ రావు
- 90 శాతం వరకు గెలవాల్సిన అధికార పార్టీ 64 శాతమే గెలిచిందన్న మాజీ మంత్రి



గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేలకు పైగా స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడితే ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కడతారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
ప్రజలు కారు గుర్తుకు ఓటేస్తారనే భయం కాంగ్రెస్ పార్టీని పట్టుకుందని అన్నారు. ఎన్నికలు పెట్టాలంటేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజగజ వణుకుతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు.నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు రేవంత్ రెడ్డి ఎన్నికలంటేనే గజగజ వణుకుతున్నాడని ఎద్దేవా చేశారు.సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం లేదని అన్నారు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరని, కానీ ఓడిపోతామనే భయంతో ఆయన ఊరూరా తిరిగాడని పేర్కొన్నారు.



### పీపీపీ విధానంపై వెనక్కి
## తగ్గేదే లేదు

- పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాజీ లేదన్న సీఎం
- పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణమంటూ స్పష్టీకరణ
- వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 30 శాతం ఆర్థిక సాయం

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)
పేదలకు నాణ్యమైన వైద్య విద్య, వైద్య సేవలు అందించే విషయంలో ఎక్కడా రాజీపడేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలోనే వైద్య కళాశాలల నిర్మాణం చేపడతామని, దీనిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు.

### కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్
# డెడ్ లైన్

- నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే
- లేకుంటే హైదరాబాద్ నడిబొడ్డున స్థానిక ప్రజాప్రతినిధులతో పరేడ్ నిర్వహిస్తాం

కరీంనగర్,డిసెంబర్24,(నిజం చెప్తుతాం)



కరీంనగర్ ఎంపీ పరిధిలో గెలిచిన బీజేపీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల అత్మీయ సన్మాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ పాల్గొన్నారు. బీజేపీ మద్దతుతో గెలిచిన 108 మంది సర్పంచులను, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సైతం ఘనంగా సన్మానించారు. రాబోటయే నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహణ






డిసెంబర్ 24( నిజం చెపుతాం) నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కొడిచెర్ల గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహణ కంటి పోరా కంటి సమస్యలు మోతి బిందు వచ్చిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కంటి ఆపరేషన్ చేయబడును అని లైన్స్ క్లబ్ క్యాంప్ ఇన్చార్జి టి హనుమంతరావు తెలియజేశారు మరియు అస్తమాల్ ఆప్టికల్ డాక్టర్ అజయ్ కొడిచర్ల గ్రామ సర్పంచ్ మండే కవిత మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు లైన్స్ క్లబ్ కంటి సమస్యలు మోతి బిందు సమస్యలు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ ఇంచార్జ్ హనుమంతరావు కొడిచర్ల గ్రామ సర్పంచ్ మొండే కవిత మాజీ సర్పంచ్ ఇర్వంత్ దండే నాగేష్ మల్లేష్ రాజప్ప కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ పండుగ శాంతికి ప్రతీక

**-అనిల్ కుమార్ యాదవ్**





శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో స్థానిక నియోజకవర్గ లేబర్ సెల్ ఉ పాధ్యక్షులు జయ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచ మనుగడను క్రీస్తు పూర్వం%ొ% క్రీస్తు శకం గా మార్చివేసింది. ప్రేమకు, శాంతికి ప్రతీకగా యావత్ ప్రపంచం ఎంతో సంతోషంగా జరుపునుకునే పండుగ గా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి అండగా ఉంటుందని. ప్రార్థన మందిరాలకు గతం కన్న ఎక్కువ నిధులు మంజూరు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల పట్ల తన ప్రేమను చాటుకున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ సమన్వయకర్త జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,టీపీసీసీ కార్యదర్శి సామెల్ కార్తీక్ తో పాటు యువజన, విద్యార్థి, కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, స్థానికులు, కృపాగ్ని చర్చి సభ్యులు, పాస్టర్ జ్యోతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరు రవి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.**

**- చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ భూక్య భద్రు నాయక్ .**



బోనకల్ డిసెంబర్ 24 నిజం చెపుతాం స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు రావినూతల గ్రామంలో షేక్ ఖాజా బేగం, కొండబోయిన శ్రీదేవి, అజ్మీర భద్రమ్మ, పుచ్చకాయల శ్రీకాంత్, చేబ్రోలు కృష్ణవేణి, లకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ భూక్యా భద్రు నాయక్ చెక్కులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జోయినబోయిన గోవిందు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ, యస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణోతు శ్రీను, షేక్ జానీ, చేబ్రోలు మల్లికార్జున రావు, ఇండ్ల నాని,భూక్యా గోవిందు, సోల శంకర్, అవునూరి సత్యనారాయణ, శ్రీను, వట్టి కొండ జగన్మోహనరావు, బొమ్మ కంటి సైదులు, కొమ్మినేని సైదులు,గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాలుగోన్న "కర్చర్ల ఎల్లేష్





శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( ఎచ్ సి యూ ) ఆవరణలోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నాను. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై కమిటీ సభ్యులతో చర్చించి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన మరియు ఆలయ పురోగతికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. "కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.

# వీధిలైట్ల వితరణ చేసిన భాగం ఫౌండర్



బోనకల్: డీసెంబర్ 24, నిజం చెపుతా%శీ% భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా 15 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను బుధవారం గోవిందాపురం ఏ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇసరం కరుణ కి వితరణగా అందజేశారు. మరో 10 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను గ్రామంలోని ఆంజనేయ స్వామి, రామాలయ దేవాలయాలలో అమర్చేందుకు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు తమ సహకారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతమైన గోవిందాపురం (ఏ) గ్రామ బాహ్య, అంతర్గత రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి దిశగా నడిపించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బోనకల్, ఆళ్లపాడు పంచాయతీలకు తమ సేవా ఫౌండేషన్ తరపున వీధిలైట్లను వితరణగా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు భాగం రాధాకృష్ణ, భాగం రాజేష్, కావూరి వెంకటరావు, భాగం శ్రీనివాసరావు, భాగం పాపారావు, కావూరి జనార్ధన రావు, కావూరి శంకర్రావు,ఇసరం గోపి, బొడ్డబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ



**- బేడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ**

షాద్ నగర్ డిసెంబర్ 24 (నిజం చెపుతాం )స్థానిక సంస్థల్లో గెలిచిన ప్రతినిధులకు ఘన గౌరవంషాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో బెడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 13 మంది విజయం సాధించిన వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లకు ఘన సత్కార కార్యక్రమాన్ని స్థానిక దేవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు సదుల ఆంజనేయులు, సదుల బాలకృష్ణ, వానరసి యాదయ్య, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం మల్లేష్, ఆల్ఇండియా బీబీజే అధికార ప్రతినిధి తూర్పాటి మొగులయ్య హాజరయ్యారు. అనంతరం షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన12 మంది వార్డు సభ్యులు, 1 ఉప సర్పంచ్ మోత్కుల గూడ వానరాసి నరసింహులు,12 మంది వార్డు సభ్యులు మోటం కుమార్, సదుల మమత బాబు, సదుల ఉమాదేవి శ్రీశైలం, వానరాశి లక్ష్మమ్మ నర్సింహులు, సదుల యాదమ్మ,సదుల లక్ష్మమ్మ ముత్యాలు , కళ్లెం వెంకటయ్య, మిర్యాల నీలమ్మ సోమయ్య, తూర్పాటి మల్లేష్, సిరిగిరి వెంకటయ్య, తూర్పాటి జంగమ్మ, వనరాసి నర్సింలు వారికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.బండారి శతకం రచయిత సదుల ఆంజనేయులు మాట్లాడుతూ%ొ% జీవితంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా పాలన సాగించాలని ఆకాంక్షిస్తూ విజేతలకు హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.సంఘం సలహాదారుడు యాదయ్య మాట్లాడుతూ%ొ% రాబోయే జడ్పీటీసి, ఎంపిటిసి ఎన్నికల్లో రిజర్వేషన్లు వస్తే ప్రతి ఒక్కరూ దాన్ని వినియోగించుకొని మన సమాజ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాలూకా బేడ బుడగ జంగం సంఘం నాయకులు ముత్యాలు,వానరాసి జగన్, మహిళా నాయకులు సక్కుబాయి, తాలూకా యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్స్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ చుంచుపల్లి డిసెంబర్24 ( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని దన్ బాద్ పంచాయతిలో సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడింది ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెవ్ ఫాదర్ బొల్లి కొండ జయరాజు ,ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జెరోమియాస్ బ్రదర్ దయాబాన్ విచ్చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.6 టు 10త్ తరగతులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగాబహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జెరోమియాస్ బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎర్రోళ్ల రాఘవేందర్ ఘన సన్మానం



కడ్తాల్ డిసెంబర్ 24 ( నిజం చెబుతాం ) కడ్తల్ గ్రామ అంగన్వాడీ కార్యకర్తలు, కడ్తాల్ మండల ఫీల్డ్ అసిస్టెన్స్, కడ్తాల్ గ్రామ ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కడ్తాల్ గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 4వ వార్డు మెంబర్ గా గెలపొందిన ఎర్రోళ్ల రాఘవేందర్ ని , 8వ వార్డు సభ్యులు దుడ్డు పూలమ్మ మల్లయ్య , (నాగరాజు) ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం నాయకులు కటికపల్లి రమేష్ ,మూడ రాజు , మూడ గణేష్ , మూడ యాదగిరి , చెన్నమోని కృష్ణా , మూడ భిక్షపతి , మూడ మల్లేశ్ , ముచర్ల రమేష్ , మూడ మహేష్ , ఢిల్లీ చెన్నయ్య ,అంగన్వాడీ కార్యకర్తలు మంగమ్మ జ్ఞానేశ్వరి కర్రోల బాలమణి , ఫీల్డ్ అసిస్టెన్స్ సంఘం నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు కాలే వెంకటేష్ కడ్తాల్ , బొమ్మరాజు సత్తయ్య ఎక్కాయిపల్లి , మారెళ్ళ యాదగిరి రావిచెడు , పెద్దమోని శీను చల్లపల్లి , పట్నం శ్రీనివాస్ కర్కల్పహాడ్ , కేతవత్ రమేష్ మాదారం , కేతావత్ శ్రీనివాస్ మైసిగండి , లక్ష్మణ్ వాస్ దేవ్ , ఎర్రోళ్ల రామచంద్రయ్య , ఎర్రోళ్ల జంగయ్య గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**- పాములపల్లి లో వృద్ధులకు రగ్గులు (దుప్పట్లు) పంపిణీ చేయడం జరిగింది**

**- క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది**

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

భద్రాచలం డిసెంబర్ 24(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నేషనల్ సెక్రటరీ పొడుతూరి రమాదేవి స్వగ్రామం పాములపల్లిలో వృద్ధులకు రగ్గులు అనగా చలి నుండి కాపాడే దుప్పట్లు ఈరోజు పంపిణీ చేయడం జరిగింది,సఖి మహిళా మండలి నేషనల్ సెక్రటరీ పొడుతూరి రమాదేవి స్వగ్రామం పాములపల్లి లో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. పాములపల్లి లో సఖిలో చేరిన కుటుంబాలను ఘనంగా సత్కరించడం జరిగినది మా సఖి నేషనల్ సెక్రటరీ పొడుతూరి రమాదేవి ఇటీవల కాలంలో వార్డు మెంబర్ గా గెలవడం జరిగినది. ఆ సందర్భంగా పొడుతూరి రమాదేవిని సత్కరించడం జరిగినది,సఖి మహిళా మండలి నేషనల్ సెక్రటరీ పొడుతూరి రమాదేవి సఖి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంది. పొడుతూరి రమాదేవికి భర్త పోడుతూరి కన్నయ్య పూర్తిగా సహకరిస్తూ సఖి సేవా కార్యక్రమాలలో తమ వంతు పాత్రను పోషిస్తున్న వారిని అభినందించడం జరిగినది. అదేవిధంగా పొడుతూరి రమాదేవి కన్నయ్య దంపతులు సఖి మహిళా మండలి సభ్యులకు మరియు అక్కడికి వచ్చిన వృద్ధులకుమంచి భోజనం ఏర్పాటు చేయడంతో పాటు అక్కడికి వచ్చిన వారందరికీ రగ్గులు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగస్వాములైనందుకు వారిని సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్.చైర్మన్,గాఅభినందిస్తున్నానుఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గైని లక్ష్మీబాయి, జాతీయ అధికార ప్రతినిధి భోగినేని వరలక్ష్మి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల సుజాత, నేషనల్ సెక్రటరీ నాగేండ్ల రేణుక, నేషనల్ కమిటీ సభ్యులు మిరియాల నాగమణి, భూక్యా హేమలత, జిల్లా ఉ పాధ్యక్షులు గైని మౌనిక, పాల సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం రాణి పాములపల్లి సోదరీమణులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో క్రియేటివ్ డిజిటల్స్ ప్రారంభోత్సవం..పాల్గొన్న ప్రముఖులు




శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బుధవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలో సినీ టౌన్ థియేటర్ రోడ్ లో హరిక్రిష్ణ, రవి కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో నూతన క్రియేటివ్ డిజిటల్స్ షాప్ ని, వారి ఆహ్వానం మేరకు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్,ఓం ప్రకాష్ గౌడ్, వీరేందర్ గౌడ్, మోహన్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్,మన్నేపల్లి సాంబశివ రావు, కృష్ణ పటేల్, నాగేశ్వర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తిరుపతి, సత్తిరెడ్డి, మన్నే విజయ్ ముదిరాజ్, నరేందర్, హరిక్రిష్ణ, రవి కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, కమలాకర్ రెడ్డి, పెదబాబు, శ్రీకాంత్, అభిజిత్, ప్రసాద్, శేఖర్ నాయుడు, నాని, మూర్తి, రామాంజనేయులు, రాము, పవన్ రెడ్డి, తదితరులు పాల్గొని హరి కృష్ణ, రవి కుమార్ గౌడ్ ల కి శు భాకాంక్షలు తెలియజేశారు.

# భార్యను పిడిగుద్దులతో చంపిన భర్త



శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో భర్త చేతిలో భార్య మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%%% రాజు, విజయలక్ష్మి అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి గత ఎనిమిదేళ్లుగా మియాపూర్ గోకుల్ ప్లాట్స్‌లో నివాసం ఉంటున్నారు. రాజు ఇటీవల కాలంలో జల్సాలకు అలవాటు పడి బాధ్యతారహితంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. ఈ విషయమై భార్య విజయలక్ష్మి తరచూ మందలించడంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతూ వచ్చాయి. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. భర్త ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో ఈ విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు చెప్పాలని విజయలక్ష్మి నిర్ణయించుకుంది. ఇందుకోసం ఆమె ఇంటి నుంచి బయలుదేరగా.. దారిలోనే రాజు ఆమెను అడ్డగించాడు. ఇద్దరి మధ్య మరోసారి వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఆగ్రహంతో రాజు నియంత్రణ కోల్పోయి భార్యపై పిడిగుద్దులతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడిలో విజయలక్ష్మి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. పరిస్థితి విషమించడంతో రాజే ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాడు. అయితే చికిత్స పొందుతూ విజయలక్ష్మి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే ఈ హత్యకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. ఇద్దరు చిన్నపిల్లలు తల్లిని కోల్పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసుపై సమగ్ర విచారణ కొనసాగుతున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు

# సైబరాబాద్‌లో తగ్గిన నేరాలు..







**- 2025 వార్షిక నివేదికను వెల్లడించిన సిపి అవినాష్ మహంతి.....**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – సైబరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగిన “సైబరాబాద్ పోలీస్ వార్షిక ప్రెస్ మీట్ – 2025” సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి సీనియర్ అధికారులతో కలిసి ప్రసంగించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నేర కేసులు 2025లో స్వల్పంగా తగ్గుదల నమోదు చేశాయి, మొత్తం కాగ్నిజబుల్ నేరాలు 2024లో 37,689 కేసుల నుండి ఈ సంవత్సరం 37,243కి తగ్గాయి, ఇది 1.18% తగ్గుదల అని సైబరాబాద్‌లో మొత్తం నేరాలు స్వల్పంగా తగ్గాయి ప్రాధాన్య మూలం సందర్భంగా నేరారోపణలు 2024లో 37,689 కేసుల నుండి ఈ సంవత్సరం 37,243కి తగ్గాయి, ఇది 1.18% తగ్గుదల అని పోలీసులుమొత్తం మీద తగ్గుదల ఉన్నప్పటికీ, ఆస్తి నేరాలు నేరాలలో 15% ఉన్నాయి, ఇది 2024లో 12% నుండి పెరిగింది, తరువాత రోడ్డు ప్రమాదాలు 12% కేసులుగా ఉన్నాయి, ఇది 2024లో 10% నుండి పెరిగింది. మహిళలపై నేరాలు 8% నుండి 9%కి స్వల్పంగా పెరిగాయి, దాడి, హత్య, లైంగిక వేధింపులు వంటి శారీరక నేరాలు 6% నుండి 8%కి పెరిగాయి. సైబర్ నేరాలు 21% వద్ద అతిపెద్ద నేరాల వర్గంగా కొనసాగుతున్నాయి, అయినప్పటికీ దాని వాటా 2024లో 32% నుండి గణనీయంగా తగ్గింది. పోలీసు అధికారులు పెరిగిన నిఘా, దృష్టి సారించిన అమలు డ్రైవ్‌లు మరియు గుర్తింపు మరియు నివారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల ఈ స్వల్ప తగ్గింపు జరిగిందని పేర్కొన్నారు. సైబర్ నేరాల కేసుల్లో అరెస్టులు 2025లో 917కి పెరిగాయి, అంతకు ముందు సంవత్సరం 534గా నమోదయ్యాయి. కేసుల సంఖ్య మరియు ఆర్థిక నష్టాలను తగ్గించడంలో దృష్టి సారించిన అవగాహన ప్రచారాలు, మోసపూరిత ఖాతాలను వేగంగా స్తంభింపజేయడం మరియు బ్యాంకులు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం కీలక పాత్ర పోషించాయి, సైబర్ నేరాల కేసుల తగ్గుదలపై, కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలలో అవగాహన పెరగడం, హెల్ప్‌లైన్ 1930లో సత్వర నివేదిక ఇవ్వడం, బ్యాంకులతో సమన్వయం మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ప్యాడ్ కీలక పాత్ర పోషించాయనిఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**- పేర్ల నాగయ్య, సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి**



నాగారం డిసెంబర్ 24.నిజం చెపుతాంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహిద్దామని సి.పి. (ఐ ఎం-ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో తిరుమలగిరిలో ని వివిధ కాలనీలకు చెందిన 11 కుటుంబాలు సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన ఈ పిలుపును ఇచ్చారు. యంకోజు శేఖరయ్య, బొడ్డుపల్లి యాదయ్య, రాపోలు సాలయ్య, ఓర్సు బాలయ్య, ముద్దంగుల నరసింహ, బైరబోయిన వెంకటయ్య, బొజ్జ ఎల్లయ్య, మారపాక మల్లమ్మ, ఎల్లంల శశిరేఖ, కొంచెం లలిత, యాట ఉమ కుటుంబ సభ్యులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఎంతోమంది పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, దానికి పేరు మార్చి, అంతిమంగా ఆ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలను ప్రజలు ఐక్యంగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టానికి 90% నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉండగా, కేవలం 60 శాతం మాత్రమే ఇస్తామని, 40శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని కేంద్రం వాదించటం అర్థంలేని పని అన్నారు. అందుకని వెంటనే ఈ యాప్ ను రద్దు చేసి పాసుబుక్కుల ఆధారంగా రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేసినారు. అందుకని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య ఉద్యమాల ద్వారా తిప్పి కొడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓర్సు రాములు, యాకయ్య,జానీ బేగం, చాగంటి నరసక్క, దాసరి లక్ష్మి, కుమారి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నాగారం సర్పంచ్ ను సన్మానించిన బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు



నాగారం డిసెంబర్ 24.నిజం చెపుతాం... నాగారం మండలం నూతన సర్పంచ్ గుంటకండ్ల రామచంద్ర రెడ్డి ని బుధవారం సూర్యాపేట జిల్లా బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్ర బోయిన సైదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్ర బోయిన సైదులు మాట్లాడుతూ దేశ చరిత్రలో 95 ఏళ్లకు సర్పంచ్ అయినా వ్యక్తి రామచంద్ర రెడ్డి గారిని కొనియాడారు. ప్రజలకు సేవ చేయడానికి వయసుతో సంబంధం లేకుండా తన పుట్టిన గ్రామం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు బైరోజు మదనాచారి కక్కిరేణి నాగేంద్రబాబు కిరణ్ కుమార్ ముత్యం నాగేంద్రబాబు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మలుపుకు ప్రతీకగా పంచాయతీ ఎన్నికల ఫలితాలు



బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు వ్యాఖ్య

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఒక సాధారణ ఎన్నికల ప్రక్రియగా కాకుండా, ఒక సామాజిక మలుపుకు ప్రతీకగా నిలిచాయని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారుబుధవారం నాడు హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బీసీ ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ....ఈ ఎన్నికలు బీసీల రాజకీయ చైతన్యాన్ని, వారి సంఘటిత శక్తిని, , బీసి ల స్వాభిమానాన్ని చాటాయని . ముఖ్యంగా గ్రామ స్థాయిలో బీసీ వాదం ఎంత లోతుగా ప్రజల్లోకి వెళ్లిందో ఈ ఫలితాలు నిరూపించాయని. తెలంగాణలో మొత్తం 12,760 గ్రామపంచాయతీలు ఉండగా. వీటిలో 2,537 గ్రామపంచాయతీలు ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు రిజర్వ్ చేయబడగా, ఈ ఏజెన్సీ ప్రాంతాలను మినహాయిస్తే, మిగిలిన 10,023 గ్రామపంచాయతీల్లో రిజర్వేషన్ కేటాయింపులు ఎస్సీలకు 2,090, ఎస్టీలకు 714, బీసీలకు 2,186, జనరల్ కేటగిరీకి 5,233 గ్రామపంచాయతీలు కేటాయించబడ్డాయని. శాతం వారిగా పరిశీలిస్తే, ఎస్సీలకు 20.45%, ఎస్టీలకు 6.98%, బీసీలకు 21.38%, గ్రామాజనరల్ కేటగిరీకి 51.18% గ్రామపంచాయతీలు రిజర్వ్ అయ్యాయని ఈ గణాంకాలే, జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 21.38 శాతం మాత్రమే రిజర్వేషన్ దక్కడం, వ్యవస్థాగత అన్యాయానికి నిలువెత్తు నిదర్శనమని. అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఈ రిజర్వేషన్ పరిమితులను బద్దలు కొట్టి బీసీలు రిజర్వ్ అయిన 2,186 సర్పంచ్ స్థానాలతో పాటు, జనరల్ కేటగిరీల్లో మరో 2,937 స్థానాల్లో విజయం సాధించి బీసీలు 5123 (50.11 % ). సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నారని నేడు ఈ శాతం 50% అంటే బీసీ వాదం పెద్ద ఎత్తున పని చేసి నట్లే అని చెప్పక తప్పదని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్ బిల్లుకు మోకాలడ్డినబిజెపి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని పార్లమెంట్లో బీసీ బిల్లులను అడ్డుకోవడం ద్వారా బీసీల నోటి దగ్గరికి వచ్చిన కూడును దూరం చేసిన పార్టీగా బిజెపి పై ప్రజలలో అభిప్రాయ ము ఏర్పడింది. లోకసభ ఎన్నికలలో 8 స్థానాలు గెలుచుకున్న పార్టీ నేడు పంచాయత్ ఎన్నికలలో కేవలం 688స్థానాలు అంటే 5.40% గెలిచి ప్రజా ఆగ్రహానికి గురైనదని, భవిష్యత్తులో బీసీ వాదాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లి ఉద్యమాన్ని బలంగా నిర్మిస్తే భవిష్యత్తు బేసిలదేనని ఆయన అన్నారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపు రాజు ప్రధాన కార్యదర్శి కృష్ణ గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలు గౌడ్, నరసమ్మ పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐ.పి.ఎస్.



డిసెంబర్ 24 సూర్యాపేట(నిజం చెపుతాం) జిల్లా వ్యాప్తంగా 12 శాతం తగ్గిన నేరాలు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా పోలీసు సేవలను ప్రజలకు చేరువ చేశాం-పోలీస్ ప్రజా భరోసా ద్వారా సామాజిక అంశాలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజా నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళ వేధింపులపై విస్తృతంగా అవగాహన కల్పించాం. ఈ సంవత్సరం లో తీవ్రమైన నేరాలు 42.8 శాతం, దొంగతనాలు 32 శాతం, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, రోడ్డు ప్రమాద మరణాలు 26.6 శాతం తగ్గాయి. మహిళల సంబంధ నేరాలు 14 శాతం తగ్గాయి. పోలీసు పై ప్రజల్లో నమ్మకం కలిగించడం వల్ల 82 శాతం పిర్యాదులు పెరిగాయి. ప్రజల భద్రత, రక్షణలో పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట భద్రత కల్పించాం. రాబోవు రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తాం, పోలీసు ప్రజా భరోసా కొనసాగిస్తాం. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా. బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా పోలీస్ 2025 సంవత్సరం వార్షిక వేడుకను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు పోలీస్ సేవ మరింత చేరువ చేసామని సాంఘిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, చట్టాల అమలు, మహిళల భద్రత, వేధింపుల నిర్మూలన, రోడ్డు భద్రత, సత్ప్రవర్తన పట్ల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని దీని ద్వారా 320 గ్రామాల్లోను, ఎస్సి, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన 60 విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం, తద్వారా జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో మొత్తంగా 12% నేరాలు తగ్గాయి ఇందులో ముఖ్యంగా తీవ్రమైన నేరాలు 42.8% తగ్గాయి, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, 32.8 శాతం దొంగతనాలు తగ్గాయి, నేరాలను తగ్గించడంలో జిల్లా పోలీసు శాఖ ప్రగతి సాధించినది అని అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం రక్షణ కల్పించడంలో జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం రాత్రింబవళ్లు కృషి చేస్తుంది అన్నారు. రాబోవు రోజుల్లో కూడా పోలీస్ శాఖ ప్రజలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తుందని నమ్మకంతో పనిచేస్తామని అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నాము పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ గారు వెంట అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి డిఎస్పీలు ప్రసన్నకుమార్ శ్రీనివాస్ రెడ్డి, సిఐలు వెంకటయ్య నాగేశ్వరరావు రాజశేఖర్, చరమంద రాజు, శివశంకర్, బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# వైశ్య లైమ్ లైట్ అవార్డుకు ఎంపిక నై వీరవల్లి శ్రీలత

**- సన్మానించిన ఆర్యవైశ్య మహిళ సంఘ సభ్యులు.**



నేరేడుచర్ల, డిసెంబర్ 24/నిజం చెపుతాం న్యూస్:రెండు తెలుగు రాష్ట్రాల్లో వైశ్య లైమ్ లైట్ ఆన్లైన్ ఓటింగ్ పోటీ నిర్వహించగా అందులో గెలుపొందిన వారికి మోస్ట్ పాపులర్ ఉమెన్ గా గుర్తించి వైశ్య లైమ్ లైట్ అవార్డుకు అర్హత సాధించారు, మన నేరేడుచర్లకు చెందిన వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు పోటీలో పాల్గొని 12వ స్థానంలో అవార్డుకు అర్హత సాధించారు, డిసెంబర్ 27వ తారీకున అట్రా లెక్స్ కన్వెన్షన్ లో జరిగే అవార్డు ఫంక్షన్ కి శ్రీమతి శ్రీలత కోటేశ్వరరావు నిఇన్వైట్ చేయడం జరిగింది. శ్రీమతి వీరవెల్లి శ్రీలత గత పది సంవత్సరాలుగా వాసవి క్లబ్లో సేవలందిస్తూ మరియు ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్గా పదివేల మంది విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ కండక్ట్ చేయడం జరిగింది. బాలసరక్ష వాలంటీర్ గా, యాంటీ డ్రగ్ సోల్జర్ గా, యువ వికాస్ ట్రైనర్ గా ఇలా ఎన్నో సేవ కార్యక్రమాలు సమాజానికి అందిస్తున్నారు. అవార్డు గెలుపొందిన సందర్భంగా తన స్నేహితులందరూ కలసి చిరు సత్కారం చేయటం జరిగింది. మహిళలందరికీ ఆదర్శంగా అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి గెల్లి మహాలక్ష్మి, పోలిశెట్టి ధనలక్ష్మి, యాదా సంతోషి, రాచకొండ స్వాతి, గారిని అనురాధ, గెల్లి పుష్పలత, యాద స్వాతి, గెల్లి అనూష, చేదేళ్ల లక్ష్మీ గోపిక, దేవరశెట్టి శ్రీలక్ష్మి పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హుజూర్ నగర్ డిసెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణరావు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే,అన్ని పండగల ప్రాముఖ్యతను తెలియచేయడానికి పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంటా క్లాజ్,ఏంజెల్ వేషధారణలో అలరించారు. క్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక,క్రిస్మస్ ట్రీ,స్టార్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తదనంతరం ప్రత్యేక ప్రార్థనలు,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి,అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్,నాగ మల్లేశ్వరి,సంధ్య,ప్రియాంక,మమతనందిని, శ్రీకళలక్ష్మీ,గోవర్ధన్, మమత,తేజస్వి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందు

**- పశువైద్యాధికారి నరేష్.**



నేరేడుచర్ల, డిసెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్:బూర్గుల తండా గ్రామపంచాయతీ పరిధిలో నట్టల నివారణ జీవాలలో ఎదుగుదల ఉంటుందని పశువైద్యశాల అధికారి నరేష్ బుధవారం అన్నారు. బూర్గుల తండ గ్రామ సర్పంచ్ మాలోతు నాగు నాయక్ నట్టలనివారణ కు ఉచిత మందులు పంపిణీ ప్రారంభించినారు ఈ సందర్భంగా పశువుల వైద్యాధికారి మాట్లాడుతూ జీవాలలో నట్టల బెడద సర్వ సాధారణమని నేలకు దగ్గరలో ఉన్న మేత మేడం వలన ఈ సమస్య ఉత్పాదమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# వంట గ్యాస్ కంపెనీల దోపిడీని అరికట్టాలి

**- సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి.**




నేరేడుచర్ల, డిసెంబర్ 24/నిజం చెపుతాం న్యూస్:గ్యాస్ కంపెనీల దోపిడీని అరికట్టాలి 30 కిలోమీటర్ల వరకు ఎలాంటి రుసుము లేకుండా బిల్లు ప్రకారం ఇవ్వవలసి ఉన్నది కానీ బిల్లు మీద 75 రూపాయలు ఎక్కువగా ప్రజల వద్ద నుంచి వసూలు చేస్తున్నారు బిల్లు 926 రూపాయలు ఉన్నా కానీ 1000 రూపాయలు వసూలు చేస్తున్నారు ఎందుకయ్యా అంటే ₹1000 రూపాయలు ఇవ్వాల్సిందేనని అంటున్నారు గ్యాస్ కంపెనీ యజమాని యజమానులు మీరు పంపే గ్యాస్ డెలివరీ వారిని ఎక్కువ వసూలు చేయకుండా చేయవలసిందిగా కోరుచున్నాము మిర్యాలగూడ నుండి నేరేడుచర్లకు 16 కిలోమీటర్లు హుజూర్నగర్ నుండి 22 కిలోమీటర్లు పెనుబాడు నుండి 30 కిలోమీటర్లు అయినా కానీ ప్రజలనుండి సిలిండర్ కి 75 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు దీనిపై కంపెనీ యజమానులు వెంటనే చర్యలు తీసుకొని తగ్గించవలసిందిగా కోరుచున్నాము లేని ఎడల దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన చేయగలము సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి నేరేడుచర్ల వారు సమావేశంలో తెలిపారులి

# రైతులుగా మారిన విద్యార్థులు




కోదాడ, డిసెంబర్ 24(నిజం చెపుతాం) కోదాడ పట్టణ పరిధిలోని రామ్మూర్తి నగర్, శ్రీమన్నారాయణ కాలనీల్లో గల స్మార్ట్ పాఠశాలల్లో బుధవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రైతుల వేషధారణతో అలరించారు. విద్యార్థులకు రైతుల సమస్యలను ఉపాధ్యాయులు వివరించారు. పంట సాగు ఏ విధంగా చేయాలనే అంశాలపై ప్రధానోపాధ్యాయుడు ప్రసన్నకుమార్ విద్యార్థులకు వివరించాడు. దేశాన్ని, రైతులను గౌరవించాలని సూచించారు మస్రా, సైనా, శిరీష, లహరి తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగు సర్పంచ్ ఏలుగు రాజన్నకు సన్మానం

**- ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి ఆన్సర్**

**- మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు**




ఇచ్చోడ డిసెంబర్ 24(నిజం చెపుతాం) : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా తన బాల్య మిత్రుడైనటువంటి ప్యూర్ డైరీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా తలమడుగు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎలుగు రాజన్న బుధవారం మాట్లాడుతూ ప్యూర్ డైరీ వ్యాపారం గురించి అలాగే పాడి పరిశ్రమ గురించి గ్రామస్తులకు ఉపాధి కల్పించే అవకాశాల గురించి చర్చించుకున్నారు. ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రాకేష్ , శ్రీకాంత్ సుశీల్, తదితరులున్నారు.

# ఆకులని నితిన్ సాధనకు అభినందనలు



**- పట్టుదల ముందు అడ్డంకులు ఓడిపోయాయి**

**- భైంసా యువకుడు నితిన్ ఆకుల ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగం సాధన**

డిసెంబర్ 24: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భైంసా పట్టణానికి చెందిన నితిన్ ఆకుల బక్కచిక్కిన దేహంతో ఉన్నప్పటికీ లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమించాడు.పరుగెడుతూ, పడుతూ, ఎన్నో అడ్డంకులు, హేళనలు, అవమానాలు ఎదురైనా పట్టుదల విడువకుండా విక్రమార్కునిలా ముందుకు సాగాడు. చివరికి తన కలను సాకారం చేసుకుంటూ ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగం సాధించి భైంసా పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు.ఆకుల గంగసాగర రాజు దంపతుల కుమారుడైన నితిన్ ఆకుల సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా భైంసా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అనితా బాలాజీ సూత్రవే శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. నితిన్ ప్రతి యువకుడికి ఆదర్శంగా నిలిచాడని ఆమె అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ ధనేవర్, పెరుగిల్ల బాబు, కాక నవీన్ తదితరులు పాల్గొని నితిన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతి యువకుడు తమ తమ లక్ష్యాల కోసం పట్టుదలతో శ్రమించాలని, విక్రమార్కునిలా కష్టపడి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని వారు సూచించారు.

# బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తల సమావేశం



ఇచ్చోడ డిసెంబర్ 24(నిజం చెపుతాం) :నేడు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం తేదీ 25-12-2025 గురువారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సమయం 11:38 నిమిషాలుకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవితేజ హోటల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు అందరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ ఆయన అన్నారు.

# నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారం బంజారా వేషధారణతో



ఇచ్చోడ డిసెంబర్ 24(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని జల్ద గ్రామంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ కులాలకు సంబంధించిన పాలకులు గెలుపొందిన విషయం తెలిసిందే. ఏజెన్సీ ప్రాంతం ఎస్టీ రిజర్వడ్ కావడంతో గతంలో ఉప సర్పంచ్ గా సేవలందించిన వ్యక్తికి రిజర్వేషన్ సహకరించడంతో ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. బంజారా వేషధనలు ప్రమాణ స్వీకారానికి రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. తరాలు మారుతున్న తరుణంలో ఇలాంటి బంజారా వేషధారణతో సర్పంచ్ ప్రమాణస్వీకారం చేయడంతో గ్రామంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ ప్రియాంక ప్రవీణ్, ఉప సర్పంచ్ మోటపతి ఉమాకాంత్, వాడు సభ్యులు రాథోడ్ గోవింద్, ముస్లిం మురళి, జాదవ్ రాహుల్, రఫన్ మీరాబాయి, ఆడే అశ్విని, ముందే పూజ, ఆడే గబ్బర్ సింగ్, స్పెషలాఫీసర్ రమాకాంత్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, జగన్ మోహన్ సింగ్, మనోహర్, ఆడే రాము, శివాజీ, లంగ్డే వినాయక్, ముస్లిం శివాజీ, కదం శివానంద్, మతపతి గణపతి, రమేష్ పటేల్, గణపతి ఏవులే ప్రహ్లాద్ జాదవ్ ,గ్రామ పెద్దలు రాతో రవీందర్ , భానుదాస్ గిత్తే తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకుడు అయ్యన్నగారి పోశెట్టి



డిసెంబర్ 24(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ పట్టణంలోని బాగులవాడ వీధికి చెందిన మొగిలి పోతన్న అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై దేవిబాయి నర్సింగ్ హోమ్‌లో శస్త్రచికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అయ్యన్నగారి పోశెట్టి మానవతా దృక్పథంతో స్పందించ బాధిత కుటుంబానికి తనవంతు సహాయాన్ని అందించారు.పోతన్న భార్య మొగిలి సుమలతకు రూ.10,000/- (పదివేల రూపాయలు) నగదు ఆర్థిక సహాయం అందజేసి, బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి, మరింత సహాయం అందేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ (ఎఫ్ ఎస్ సి ఎస్ ) చైర్మన్ ధర్మాజీగారి రాజేందర్, అయ్యన్నగారి శ్రీనివాస్, ఎర్రబోతు సోమేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ హర్షద్, ఫిర్దోస్, అయ్యన్నగారి అరవింద్, నాయుడి అనిల్, అయ్యన్నగారి రాజు, మొగిలి శ్రీనివాస్, సాయి, దేవరకోట ఆలయ డైరెక్టర్ సుంకరి భీమేష్, అయ్యన్నగారి సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం

**- పెండల్ధారి గిరిజన గ్రామంలో అటవీ కార్చిచ్చు నివారణపై అవగాహన కార్యక్రమం**




డిసెంబర్ 24:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సారంగపూర్ మండలం కౌట్ల బీట్ పరిధిలోని సారంగపూర్ వెస్ట్ సెక్షన్ అటవీ సరిహద్దు గిరిజన గ్రామం పెండల్ధారిలో అటవీ కార్చిచ్చు నివారణ, అటవీ సంరక్షణపై దాని ప్రభావం అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ కార్చిచ్చుల వల్ల కలిగే నష్టాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అటవీ పరిరక్షణలో గ్రామస్థుల బాధ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రతి కుటుంబానికి దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి.వి. రామకృష్ణ రావు, పెండల్ధారి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, సారంగపూర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ నజీర్ ఖాన్, రషీద్ (ఎఫ్ఎస్ఓ), వెన్నెల, సుజాతతో పాటు సారంగపూర్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.అటవీ సంపదను కాపాడేందుకు ప్రజలు అటవీ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

# నేరడిగొండ గ్రామపంచాయతీ చరిత్రలో ఎవరు కూడా రెండోసారి గెలవలేదు, గెలవరు

**- నువ్వు కూడా గెలవవు, గెలవలేవు అనే మాట**

**- ఈ గ్రామపంచాయతీ ఎన్నికలో నేను బరిలో నిలబడటానికి ముఖ్య కారణం**



ఇచ్చోడ డిసెంబర్ 24(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో నేనేమి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం కాదు, నా భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక అని తెలుసు, నేనేంటో నిరూపించే ఎన్నిక అని తెలుసు, పోటీ చేద్దామా, వద్దా అని సందేహపడుతున్న సమయాన...ప్రజలలో నేను ఎంత వరకు వెళ్ళగలిగాను, నన్ను ప్రజలు ఎంతవరకు విశ్వసిస్తున్నారో తెలుసుకోవాలని ఈ పంచాయతీ ఎన్నికలో పోటీ చేయడానికి మొగ్గు చూపాను...ప్రతీ మగాడి విజయం వెనుక ఒక ఆడది ఉంటది అనేది నానుడి, కానీ నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా మగవారితో సమానంగా మహిళలకు కూడా సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో... నేడు ఒక మహిళ వెన్నంటి నిలిచి ఆమె విజయం కోసం కృషి చేయడం జరిగింది.నామినేషన్ వేసిన ముందు రోజు నుండి మొదలు... రాజకీయం తెలిసినవాడు, తెలియనివాడు, నాకు పరిచయం ఉన్నవాడు, పరిచయం లేనివాడు... ఎన్నో కుట్రలు, మరెన్నో కుతంత్రాలు, మనవాడెవడో, పరాయివాడెవడో తెలియని పరిస్థితి, వీడిని వార్డు మెంబరు ఎన్నికలో ఓడగొడితే వీడి రాజకీయ భవిష్యత్తు మొత్తం సమాప్తం అవుతుందనే దురుద్దేశంతో, ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకొని దొరికిన ప్రతి అవకాశాన్ని ఒక అస్త్రంగా వాడుకొని, కలిసిన ప్రతీ ఒక్కరికి ఓడిపోతాడని దుష్ప్రచారం చేసి, వార్డు మెంబర్ గా గెలవని వాడు మండల స్థాయి పదవులలో ఎలా గెలుస్తాడు, అసలు వీడికి టికెట్ కూడా రాదని విషప్రచారం చేశారు, చివరికి మతం కార్డును వాడి ఓడించాలని చూసి, ఆఖరికి డబ్బుల ఆశ చూపిన కూడా, శతవిధాలుగా ప్రయత్నించినా అన్నింటిని ఓర్పుతో భరించినా...నామీద ప్రజల ఆశీర్వాదం, మద్దతు ఉన్నంత రోజులు ఎవడు కూడా ఏమి చేయలేదు.రాబోవు రోజుల్లో మండల స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాబలంతో, ప్రజామద్దతుతో బరిలో ఉండడం ఖాయం ఆయన అన్నారు.నేను ఎప్పటికీ, ముమ్మాటికీ ప్రజా పక్షమ

మరి మీరు నా పక్షాన నిలబడతారా పేర్కొన్నారు.

# సోన్ మండలంలోని సోన్‌లో అయ్యప్ప మహా పడిపూజ





డిసెంబర్ 24 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సోన్ మండల్ సోల్ విలేజ్ బుధవారం రోజున మహా పడిపూజ సోను గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు ఆర్కెస్ట్రా బృందం మాత స్వాములు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున స్వాములు ఆర్కెస్ట్రా బంధం మాత స్వాములు సోను స్వాములు గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మహా పడిపూజకు సోన్ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో భక్తి శక్తులతో పరవశించారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చరిత్రఆత్మక గ్రామంలో ఘనమైన విజయం సాధించిన బిఆర్ఎస్



**- బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్**

ఆదిలాబాద్ డిసెంబర్ 24(నిజం చెపుతాం) : తలమడగు మండలంలోని బరంపూర్ గ్రామ పంచాయతీ గత 69 సంవత్సరాల నుంచి మొదటి సారి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా బలపరిచిన మెస్రం దేవరావు గా ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి ఘన విజయం సాధించారు. అదేవిధంగా గ్రామంలో 10 వార్డులకు ఎన్నిక జరగగా 10/10 కూడా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు బారీ మెజారిటీ తో విజయం సాధించగా బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బరంపుర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మెస్రం దేవురావు ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితో పాటు గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

గుడిహత్నూర్ డిసెంబర్ 24 (నిజం చెపుతాం ప్రతినిధి) గుడిహత్నూర్ మండల మాజీ ఎంపీపీ జ్ఞాను కేంద్రే తండ్రి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు వారి స్వగ్రామం మన్నూరు కి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బి అర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



# నట్టల నివారణ మందు వినియోగించుకోవాలి

**- పశువైద్య డాక్టర్ రాథోడ్ జీవన్**

నేరడిగొండ డిసెంబర్ 24(నిజం న్యూస్, ప్రతినిధి ): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఈరోజు మండలంలోని బుద్ధికొండ, ఇస్పూర్,రాజుల తండా గ్రామాలలో మండల పరిషత్ శాఖ ఆధ్వర్యంలో నట్టల మందును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి రాథోడ్ జీవన్ మాట్లాడుతూ నట్టల మందును తమ పశువులకు తప్పకుండా వేయించాలని యజమానులకు తెలియజేశారు. ఇందులో నేరడిగొండ మండల పశు వైద్య శాఖ సిబ్బంది ఉన్నారు.



# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ తో - ఏలేటి అశ్విన్ రెడ్డి

**- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పక్క - అశ్విన్ రెడ్డి**

నేరడిగొండ డిసెంబర్ 24(నిజం న్యూస్, ప్రతినిధి ):నేరడిగొండ ఏలేటి అశ్విన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి వారితో మర్యాదపూర్వక భేటీ లో పాల్గొన్నారు.అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ని అశ్విన్ రెడ్డి శాలువాతో సత్కరించారు .మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు సత్ఫలితాలను ఇచ్చాయని రాబోయే రోజుల్లో కూడా జరిగే లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురేలా కృషి చేయాలనీ అశ్విన్ రెడ్డి కి సూచించారు .మరియు మొన్న జరిగిన ఇక్కడి నేరడిగొండ సర్పంచ్ అభ్యర్థి పైన కూడా ఆరాదీశారు.



అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ తప్ప కుండా మీ మాట ని తూచా తప్పకుండ పాటిస్తూ రాబోయే ఎన్నికల కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీ బలోపేతం పై మరింత దృష్టి సాధిస్తానని తెలియచేసారు.

# ఏఎస్ఎం హాస్టల్ పై కొందరు సీనియర్ జూనియర్ విలేకరుల దౌర్జన్యం

**- న్యాయం చేయాలని ఏఎస్ఎం హాస్టల్ చైర్మన్ సృజన్ అధికారులకు వినతి**







జన్నారం,డిసెంబర్ 24,(నిజం చెపుతాం న్యూస్)ఏఎస్ఎం హాస్టల్ చైర్మన్ సృజన్ కుమార్ జన్నారం మండల కేంద్రంలో జూన్ 10న స్థాపించారు.నాటినుండి సృజన కు అడుగడుగున ప్రాబ్లమ్స్ క్రియేట్ చేస్తూ,జన్నారం మండలంలో ఉన్న విలేకరులు అని చెప్పుకుంటూ మండల ఇద్దరు సీనియర్,జూనియర్ విలేకరులు,వారు సృజన్ పై తరచుగా వేధింపులకు పాల్పడుతూ,సృజన్ లేని సమయంలో అయన ఏఎస్ఎం హాస్టల్ దగ్గరకు వెళ్లి సృజన్ భార్యతో అసభ్యకరంగా మాట్లాడుతూ డబ్బులు ఇవ్వాలని బెదిరించసాగారన్నారు.డబ్బులు ఇవ్వని ఎడల ఏఎస్ఎం హాస్టల్ మీద రోజుకు ఒక వార్తని ఏఎస్ఎం హాస్టల్ గురించి చెడుగా రాస్తామని ఆ నాలుగు పత్రికల విలేకరులు బెదిరించారు.జన్నారం మండల జూనియర్ అనే విలేకరి అర్ధరాత్రి సమయంలో కూడా ఏఎస్ఎం హాస్టల్ కు వచ్చి ఒకసారి బెదిరించడం జరిగిందన్నారు.దానికి తగ్గ ఆడియోలు వీడియోలు కొన్ని సృజన్ దగ్గర ఉన్నాయన్నారు.అదే విషయాన్ని సృజన జన్నారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గొల్లపల్లి అనుష కు వినతి పత్రం రూపకంగా తెలియజేయడం జరిగిందని వారన్నారు.జన్నారం ఎస్సై తెలియజేసినప్పటికీ కూడా తన ఎలాంటి మండల విలేకరులపై విచారణ జరుపకపోగా ఏ విధంగా స్పందించకపోగా మండల విలేకరులకే మద్దతిస్తూ ఏఎస్ఎం హాస్టల్ మీదకి మళ్లీ మళ్లీ రావడం సృజన్ చెప్పడం ఇది జరుగుతూనే ఉంది గాని,సృజన్ కు ఎలాంటి సమస్యకి పరిష్కారం దొరకలేదు.సృజన్ మండల విలేకరుల మీద ఎలాంటివి ఏం చేయకుండా రిక్వెస్ట్ గా అడిగినాన్నారు.దానికి ఆ నలుగురు మండల విలేకరులు ఎందుకు ఇలా చేస్తున్నారు అని దానికి సమాధానం నువ్వు లోకల్ కాదు అని మండల ఇద్దరు సీనియర్ జూనియర్ విలేకరులు అన్నారన్నారు.ఈ విషయంలోనే రామగుండం సిపి ని సృజన్ కలిసిన పిటిషన్ ఇవ్వడం జరిగిందని సృజన్ తెలిపారు.సృజన్ హాస్టల్ మీదనే టార్గెట్ చేస్తూ ఆ నలుగురు మండల విలేకరులు రాశారు.సృజన్ హాస్టల్ వదిలి ప్రాణ భయంతో అక్కడి నుంచి ప్రాణాపాయం నుంచి బయటికి వచ్చాను గానీ,పిల్లలకి ఎలాంటి అన్యాయం జరగకుండా సృజన్ హాస్టల్ వద్ద అక్కడ స్టాప్ నుంచి పిల్లలకి ఏం కావాలో అన్ని దగ్గర ఉండొచ్చు చూసుకుని దానికి సాక్ష్యం ఏఎస్ఎం హాస్టల్ విద్యార్థులు తల్లిదండ్రులేనే అడిగి తెలుసుకోవచ్చు అని వారన్నారు.నవంబర్ 30న పిల్లలందరూ వెళ్లిపోయారు అక్కడ ఎవరుహాస్టల్ విద్యార్థులు అక్కడ ఎవరూ లేరు పిల్లలు ఆ ఉదయం కోచింగ్ అయిపోయిన తర్వాత అందరూ వెళ్లిపోయారు.డిసెంబర్ 13 హాస్టల్ విద్యార్థులు అందరు వెళ్ళిపోయారు.మండలంలోని కొందరి వద్ద డబ్బులు తీసుకొని పారిపోయినట్టు,కొందరు జాబ్స్ ఇప్పిస్తానని,ఆ నలుగురు విలేకరులు రాశారు.సృజన్ పై వచ్చిన ఆరోపణలని నిజం అవి నిరూపించాలి అది నిరూపించిన ఎడల తప్పు చేసినట్లయితే సృజన్ కు న్యాయం చేసి ఆ నలుగురు విలేకరులు పై కఠినంగా శిక్షించాలని,స్థానిక ఎస్ఐ పిలిపించి అడగని ఎడల సృజన్ ఆత్మహత్యకైనా దేనికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు.సృజన్ కుటుంబానికి గాని ఏది జరిగినా దానికి బాధ్యత మండల ఇద్దరు సీనియర్ జూనియర్ విలేకరులు,వారే కారణం తక్షణం వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సృజన్ కోరారు.

# చరిత్రత్మక గ్రామంలో ఘనమైన విజయం సాధించిన బిఆర్ఎస్

**- బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్**

గుడిహత్నూర్, తలమడుగు డిసెంబర్ 24 (నిజం చెపుతాం ప్రతినిధి)తలమడగు మండలంలోని బరంపూర్ గ్రామ పంచాయతీ గత 69 సంవత్సరాల నుంచి మొదటి సారి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా బలపరిచిన మెస్రం దేవరావు, ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి, ఘన విజయం సాధించారు అదేవిధంగా గ్రామంలో 10 వార్డులకు ఎన్నిక జరగగా 10/10 కూడా %దీ=ూ% పార్టీ అభ్యర్థులు బారీ మెజారిటీ తో విజయం సాధించగా, ఈ రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బరంపుర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మెస్రం దేవురావు కి ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులను



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితో పాటు గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోండి... న్యాయవాది డా. బి. వంశీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి





సోమాజిగూడ, డిసెంబర్ 23(నిజం చెప్తాం): ప్రజలకు ఉపయోగ పడాలన్న సంకల్పంతో తన తాత సొంత భూమిని ప్రభుత్వానికి ఇస్తే అదే స్థలాన్ని ఒక రాజకీయ నాయకుడు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా ప్రశ్నించినందుకు తననే బెదిరింపులకు గురి చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది డా. బి. వంశీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సింహా రెడ్డి, బి. ప్రసన్న కమలలతో కలిసి ఆయన మాట్లాడుతూ...గండిపేట్‌లో ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతున్న అంతర్గత రహదారిని అక్రమంగా ఆక్రమించుకున్న కార్పొరేటర్ గోపాల్ సునీతపై చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గండిపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 35, 38, 39లో దశాబ్దాలుగా ప్రజలు వినియోగిస్తున్న అంతర్గత రహదారిపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రహదారి గండిపేట్ మెయిన్ రోడ్ నుంచి అనేక ప్లాట్లు,ఇళ్లకు ప్రధాన మార్గంగా ఉందన్నారు.1960లో బైరు వెంకయ్య కొనుగోలు చేసిన భూముల్లో ఏర్పడిన ఈ రహదారి,తరువాతి లేఅవుట్లు,రిజిస్టర్డ్ సేల్ డీడ్లలో స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. పశ్చిమ వైపున ఆలయానికి,తూర్పు వైపున విద్యుత్ స్తంభాలు,మున్సిపల్ డ్రైనేజ్ లైన్లు ఉండటంతో ఇది పబ్లిక్ యాక్సెస్ రోడ్ అన్నదిస్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇండియన్ ఈజ్‌మెంట్ చట్టం%–%1882 ప్రకారం 20 ఏళ్లకు పైగా నిరంతర వినియోగంలో ఉన్న మార్గంపై ప్రజలకు చట్టబద్ధమైన హక్కు ఉంటుందని గుర్తుచేశారు. కార్పొరేటర్ తన భర్త సహకారంతో రహదారిని అక్రమంగా ఆక్రమించిన వ్యవహారంపై విచారణ జరిపించి, అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడంతో పాటు రహదారిని అధికారికంగా ప్రజా మార్గంగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఇది భూ వివాదం కాదని,ప్రజల మౌలిక హక్కులకుసంబంధించిన అంశమని చెబుతూ,అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలపైన పోరాడండి.-మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్



మిడ్జిల్, డిసెంబర్ 24, (నిజం చెపుతాం) నూతనంగా ఎన్నికయినా వార్డు సభ్యులు ప్రజాసమస్యల పైన పోరాడి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని మిడ్జిల్ మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ అన్నారు. ఈరోజుమిడ్జిల్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారా సమావేశంలో మాట్లాడుతూ జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రజా సమస్యలపైన నిత్యం పోరాడుతూనే ఉంటానని ప్రజలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ అన్నారు. మీపై ఎంతో నమ్మకంతో ఆయా వార్డుల్లో ప్రజలు మిమ్మల్ని వార్డు సభ్యులుగా గెలిపించడంజరిగింది.వారికి ధన్యవాదాలు అదేవిదంగా మివార్డులతో పాటు గ్రామంలో ఉన్న అన్ని వార్డుల సమస్యలను పాలక పక్షం దృష్టికి తీసుకువొచ్చి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా మీరు వ్యవహరించాలని గ్రామ పంచాయతీకి వచ్చే ప్రతి రూపాయిని ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రామంలో అభివృద్ధి పనులు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలి.ఎక్కడ అవినీతి జరగకుండా నిధులు దుర్వినియోగం కాకుండా చూసే బాధ్యతను గ్రామ ప్రజలు ప్రతిపక్షంగా మనకు అప్పగించడం జరిగింది.యువత గ్రామాలకు పట్టుగోమ్మలు అనె మాట నిజం చేయండి.ప్రశ్నించండి గ్రామ అభివృద్ధి సాధించండి గ్రామంలో ముఖ్యంగా అండర్ డ్రైనేజ్ వీధిలైట్లు,వాటర్ సమస్య, వెంచర్లల్లో గ్రామపంచాయతీకి రావలసిన 10 శాతం స్థలం సాధించే విషయంలోఎక్కడ రాజి పడొద్దు అని అన్నారు గ్రామంలో చాలా సమస్యలు ఉన్నయని వాటిపై గ్రామ సభలో చర్చించి పరిష్కారం చేయవలసిందిగా పాలక వర్గం పైన ఒత్తిడి తేవాలని కోరారు .మీకు గ్రామస్తులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తల మద్దతుగా ఎల్లవేళలా ఉంటుంది కాబట్టి మీరు ఎవరికి భయపడకుండా నిలదీయాలి ప్రతి నెల గ్రామపంచాయతీకి వచ్చే నిధులు ప్రజలకు తెలిసే విధంగా సమాచార హక్కుచట్టాన్ని వాడుకొనున్నట్లు తెలిపారు. ఎక్కడ అవినీతి జరగకుండా చూసుకోవాలని వార్డు సభ్యులకు సూచనలు చేసారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మిడ్జిల్ టౌన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలి..అదనపు కలెక్టర్ డి.వేణు

**- వస్తువుల కొనుగోలు సమయంలో వస్తువు ధర,నాణ్యతను పరిశీలించాలి**

**- జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

రామగుండం డిసెంబర్ 24,( నిజం న్యూస్)వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో ఎటువంటి వస్తువు కొన్న అప్రమత్తంగా ఉండాలని,తమకు ఎదురైన సమస్యలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకువెళ్లాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు.వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, తప్పనిసరిగా సరి అయిన బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.మనం జాగ్రత్తగా లేకుంటేనే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి,నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలని,జాగ్రత్తలు పాటించి మోసపోయిన సందర్భంలో అట్టి వస్తువు,సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని సూచించారు.ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో,ధర ఎక్కువగా తీసుకున్నారనో,ముగింపు తేదీ గడిచిందనో,తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.ఈ సంవత్సరం ఏర్పాటుచేసిన డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా..సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని, వినియోగదారుల న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారుఈ సమావేశంలో..జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కే ప్రకాష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతన సోనీ,పౌర సరఫరాల శాఖ అధికారి కే.శ్రీనాథ్,స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు వరలక్ష్మీ,ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 30న జాబ్ మేళా నిర్వహణ.. జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

రామగుండం డిసెంబర్ 24, నిజం న్యూస్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 30న,మంగళవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో.. జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్ ట్రైన్ మొత్తం 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్,ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ,ఎం ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్ ట్రైన్ అసోసియేట్ పోస్టులకు 10 వ,తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 30న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వార్డు సభ్యులకు సన్మానం

జడ్చర్ల డిసెంబర్ 24 (నిజం చెపుతాం)బీసీ జాగృతి సేన నాయకులు కుర్వగడ్డ పల్లి గ్రామపంచాయతీ 8వార్డ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్నికైన గోపాల్ ముదిరాజ్, ( కౌసల్య ) కురువ గడ్డపల్లి గ్రామపంచాయతీ రెండో వార్డు సభ్యులుగా ఎన్నికైన నాగేష్ ముదిరాజ్ గారికి, తంగె ళ్ళపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడుగా ఏకగ్రీవంగ ఎన్నికై ఉపసర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన చెన్నయ్య ముదిరాజ్ గారికి మండల విద్యావనల కేంద్రం ఆవరణలో శాలువా కప్పి సన్మానం చేసిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్,తొలిముడా డైరెక్టర్, తెలంగాణ ఉద్యమకారులు ఎంబీ శ్రీకాంత్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, రెండు కిలోలు బిసి జాబ్స్ రెండు కిలోలు బిసి జాగృతి సేన మండల వర్కింగ్ప్రెసిడెంట్ గోపాల్,



పట్టణ ప్రధాన కార్యదర్శి, వెంకటేష్ డాక్టర్ నారాయణ, రాజు, జహంగీర్,తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు

# కౌరం పేటలో గుప్తనిధుల కలకలం



జడ్చర్ల డిసెంబర్ 24, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలో కావేరమ్మపేటలో ఒక పాత ఇంట్లో భూమి తొవ్విన శబ్దం వస్తుందనిహాఫ్రైల్ 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు.హాఫిర్యాదు అందుకున్న జడ్చర్ల పోలీసులు వెంటనేహాకావేరమ్మపేటలోహాఉన్న ఇంటికి చేరుకొని ఇల్లు చూడగా ఇంటి పైన టెంట్లు వేసి లోపల గడ్డపారలు, పారలతో పెద్ద పెద్ద గుంతలు తొవ్వారు.హాగుప్తనిధుల కోసమే గుంతలుహాతొవ్వారాకేమైనా మర్మం ఉందనే విషయం తెలియాల్సి ఉంది. దీనిపైన లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.ఎందుకు గుంతలు తోవుతున్నారు ఎన్ని రోజుల నుంచి తొవ్వుతున్నారని పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.హా పట్టణ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుంది.హాఈ తవ్వకాల కళకళ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ బుక్క మహేష్ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ చౌహన్ జడ్చర్ల పట్టణానికి చెందిన ప్రముఖులు అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకునే పనిచస్తున్నారు

# క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు

**-మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్.**



బయ్యారం:డిసెంబర్.24.(నిజం చెపుతాం)క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ కిస్మిస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.దయామయుడు గాను కరుణామయుడు గాను ఆరాధన అందుకునే గొప్ప దైవం క్రీస్తు యేసు అని ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు.క్రీస్తు యేసు చూపిన మార్గంలో పయనించే ప్రేమ కరుణ త్యాగం శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.

# నరేంద్ర మోడీ చొరవతో గ్రామాల్లో విద్యుత్ వెలుగులు

గూడూరు ప్రతినిధి డిసెంబర్ 24 నిజం చెబుతాం

గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు కార్యక్రమానికి సర్పంచ్ శ్రీ కమల నరేష్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది.. సర్పంచ్ కమల నరేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో ఏజెన్సీ గ్రామాలలో నిరుపేదలకు విద్యుత్ కలెక్షన్లు అందియాలని కేంద్ర ప్రభుత్వం పండిత్ దీన్ దయాల్ దర్తి ఆభ జన్ జాతీయ గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి విద్యుత్ కలెక్షన్ అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారుమండలంలో చాలా గ్రామాలకు ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సహకారంతో ఏజెన్సీ గ్రామాలలో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు కృషి చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు...

మా గ్రామా అభివృద్ధియే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తామని అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సర్పంచ్ కమల గారు అన్నారు...ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీ లక్ష్మీ దేవేందర్



మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, కోయడి సైదులు, చంద్రశేఖర్, రమేష్, శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు బత్తుల రమేష్, ముత్యం శ్రీనివాస్, గోపగాని అశోక్, తూర్పాటి శంకర్, మరియు పస్తాం బొజ్జప్ప , వీరభద్రం, దొణికల రమేష్ , సునీల్. లక్ష్మణ్ ,సంజీవ, జోగ్య , గ్రామ పెద్దలు%డ% గ్రామపంచాయతీ సిబ్బంది ,ఎలక్ట్రిసిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు నమోదు తప్పనిసరి.

**-వ్యవసాయ అధికారి కే.రాజు.**




బయ్యారం:డిసెంబర్.24.(నిజం చెపుతాం)మండలంలో సాగు చేసే ప్రతి రైతుగా నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి కే. రాజు అన్నారు.ఇసుక మేది గ్రామంలో సర్పంచ్ కృష్ణకుమారి అధ్యక్షతన రైతుల అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కే.రాజు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ రాజు మాట్లాడుతూ సాగు చేసే పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ అనుసంధానం చేసియున్న రైతు సదరు వ్యవసాయ విస్తరణ అధికారి క్లస్టర్ లేదా మీసేవ కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. వీటి వలన ఎరువులు,విత్తనాలు ప్రతి రైతుకు సక్రమంగా అందే విధంగా మార్గం సుగమమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజస్విని, గ్రామ రైతులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం మొదటి రోజు నుండే.. అభివృద్ధి పనులు ప్రారంభం



**- ఆకెనపెల్లి సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్**

రామగుండం డిసెంబర్ 24,( నిజం న్యూస్)ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులు ప్రారంభించిన,సర్పంచ్ గాదే స్రవంతి-సుధాకర్. అకెనపల్లి గ్రామం అంతర్గాం మండలం రామగుండం నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా,తేదీ:24.12.2025 బుధవారం రోజున, రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు,ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి గాదె స్రవంతి-సుధాకర్ అకెనపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుండే,గ్రామ అభివృద్ధి లక్ష్యంగా..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా.. ఆకెనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన పిలకాని భాగ్య-స్వామి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన స్లాబ్ పనులకు కొబ్బరికాయ కొట్టి,పనులు ప్రారంభించడం జరిగినది.అనంతరం సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ మాట్లాడుతూ...నా మీద నమ్మకంతో 182 ఓట్ల భారీ మెజారిటీతో..ఓట్లు వేసి గెలిపించిన నా ఆకెనపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అత్యున్నత స్థాయిలో తీర్చిదిద్దుతానని,నాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజానీకానికి రుణపడి ఉంటానని అన్నారు.

# సర్పంచ్ సునీత కొమ్మలు ను ఘనంగా సన్మానించిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్

గూడూరు ప్రతినిధి డిసెంబర్ 24 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గూడూరు వారు అధ్యక్షులు ముయబోయిన వెంకన్న అధ్యక్షతన గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత కొమ్మాలు గారిని గ్రౌండ్ కు ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్కు గౌరవ అధ్యక్షులు గా ఉన్న కొమ్మాలు గారు మొదటి నుండి అసోసియేషన్కు వెన్ను దన్నుగా నిలిచి అసోసియేషన్ ముందు నడపడంలో తన పాత్ర పోషించారని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ మనలో ఒకరు సర్పంచిగా ఉండడం మన అదృష్టమని వారు గూడూరు ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సీఐ సూర్యప్రకాష్ గారు మాట్లాడుతూ కొమ్మాలు గారు గతం నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారు ఇకముందు కూడా యువకులు మత్తు పానీయాలు గంజాయి సేవించకుండా ప్రత్యేకమైన చొరవ తీసుకొని ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. సర్పంచ్ సునీత కొమ్మలు మాట్లాడుతూ నేను మీలో ఒకరిని మీతో ఒకడినని మీరిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ



భవిష్యత్తులో వాకింగ్ చేయడానికి గాను మైదానాన్ని ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్ పెట్టడానికి నా వంతుగా నేను కృషి చేస్తానని వాకర్ అసోసియేషన్కు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు. తమను సన్మానించినందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు రుణపడి ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎండి కాసిం, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు లక్ష్మయ్య ప్రచార కార్యదర్శి డాక్టర్ గోపినాథ్ కార్యదర్శి వీరన్న క్రీడా కార్యదర్శి పెనుక ప్రభాకర్ అయినబోయిన వీరయ్య శ్రీనివాస్ పూర్ణ వెంకన్న శ్యామ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్,ఉపసర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే.



**-హరిప్రియ నాయక్.**

బయ్యారం:డిసెంబర్.24.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో డిసెంబర్ 14 న జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందిన సందర్భంగా వారిని విబిటి ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచులను,ఉపసర్పంచులను ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సమావేశంలో హరిప్రియ మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో ఎంపీపీ,జడ్పీటీసీని కైవసం చేసుకోవాలని పార్టీ నాయకులను కోరారు.29 పంచాయతీ పరిధిలో 8 పంచాయతీలలో బిఆర్ఎస్ సర్పంచులను గ్రామ ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,ఆంగోత్ శ్రీకాంత్ నాయక్,ఏనుగుల ఐలయ్య,బానోతు శ్రీను నాయక్,మండల ఉపాధ్యక్షులు బానోతు మురళి కృష్ణ,బానోతు లక్ష్మణ్ నాయక్,జెర్పుల శ్రీను నాయక్, మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న,ఇస్లావత్ వీరన్న,పొడుగు సుగుణ,రేఖ యాకన్న,తొట్టి అనిల్, అజ్మీర కల్పన సునీల్ నాయక్,బైగల వీరబాబు,కొండల్ నాయక్,శోభన్, శ్రీకాంత్,ఉదయ్,బట్టు మధుకర్,అల్లం వెంకన్న, తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నట్టల మందు గొర్రె మేకలకు త్రాగిపించి ప్రారంభించిన నూతన సర్పంచులు

గార్ల డిసెంబర్ 24, నిజం న్యూస్:- గార్ల మండలం లోని గార్ల మరియు సీతంపేట గ్రామాలలో జరిగిన గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు శ్రీమతి బానోత్ పార్వతి హాతీరామ్ నాయక్, సీతంపేట సర్పంచ్, గుగులోత్ ఈర్య లు ప్రారంభించినట్లు పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులు క్రమం తప్పకుండా నట్టల మందు త్రాగించాలని, విజ్ఞప్తి చేస్తూ పెంపకదారులను కోరారు. ఈ కార్యక్రమంలో హాతీరామ్ నాయక్, వార్డు మెంబర్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, పశువైద్యాధికారి డా. సురేష్ కుమార్, సిబ్బంది శేఖర్, సరిత, చందులాల్, సంజీవ్, రైతులు



అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# 27న యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం

మహబూబాబాద్,డిసెంబర్,24,జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 27న యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉబ్బపెల్లి శ్రావణ్ తెలిపారు ఈ సమావేశానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, అసెంబ్లీ అధ్యక్షులు, అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు



తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మాజీ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి హాజరవుతారని తెలిపారు ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ శ్రేణులను ఆయన కోరారు.

# డిసెంబర్ 26న జరిగే సిపిఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**- అనేక ప్రజా కార్మిక పోరాటాలతో పునీతమైనది ఎర్రజెండా**

**- సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్**




రామగుండం డిసెంబర్ 24,( నిజం న్యూస్)అనేక ప్రజా పోరాటాలతో.. పునీతమైనది ఎర్రజెండా అని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే. కనకరాజ్ తెలిపారు.డిసెంబర్ 26న శత వసంతం లోకి అడుగిడుతున్న సందర్భంగా వాడవాడల ఎర్ర జండాలు ఎగురవేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్క్సిజం,లెనినిజం ఆశయంగా భారతదేశంలో.. 1925లో ఆవిర్భవించి భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని స్వాతంత్రోద్యమంలో.. పాల్గొనడమే కాకుండా నిజాం నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వంద సంవత్సరాలుగా పేద ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి నీడనిస్తున్న జెండా ఎర్రజెండా అని ఆయన అన్నారు.డిసెంబర్ 26న ఉదయం 10 గంటలకు స్థానిక భాస్కరరావు భవన్ లో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమై భాస్కర్ రావు భవన్ నుండి, ఊరేగింపు నిర్వహించిఉదయం 11 గంటలకు స్థానిక చౌరస్తాలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున పార్టీ మరియు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో.. పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# క్రాస్ కంట్రీ పరుగు పోటీల్లో నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 24(నిజం న్యూస్) వరంగల్ జిల్లా, మల్లంపల్లి మండలం దేవనగర్ గ్రామానికి చెందిన బి. ప్రబుదాస్ (తండ్రి : సమ్మయ్య, తల్లి : కోమల) క్రాస్ కంట్రీ పరుగు పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచాడు.జే ఎన్ ఎస్ స్టేడియం, హన్మకొండ లో ఈ నెల 22వ తేదీన నిర్వహించిన వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని క్రాస్ కంట్రీ 8 కిలోమీటర్ల పరుగు పోటీల్లో18 ఏళ్ల లోపు విభాగంలో పాల్గొని కాంస్య పతకం ( 🥉 %-% మూడో స్థానం) సాధించాడు.నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యనభ్యసిస్తున్న ప్రబుదాస్ ఈ విజయం ద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం.ఆయన జనవరి 6న గచ్చిబౌలి స్టేడియం, హైదరాబాద్ లో జరిగే జాతీయస్థాయి క్రాస్ కంట్రీ పరుగు పోటీల్లో పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, క్రీడా సంఘ ప్రతినిధులు, గ్రామస్తులు ప్రబుదాస్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే చోరవ తోనే తాత్కాలిక షెడ్లు..





**- చిరు వ్యాపారస్తులు**

**- ఎమ్మెల్లేకి కృతజ్ఞతలు తెలిపిన చిరు వ్యాపారస్తులు**

రామగుండం డిసెంబర్ 24,( నిజం న్యూస్)గోదావరిఖని చౌరస్తాలోని సింగరేణి కాంప్లెక్స్ ను సింగరేణి యజమాన్యం తొలగించిన సమయంలో.. కిరాయిదారులకు ఉన్న మేమంతా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ ని,ఆర్ జి -1 జీఎంని కలిసి,మా ఉపాధికి ఇబ్బంది కలుగుతుంది అనే అభ్యర్థన మేరకు, తాత్కాలికంగా ఎదురుగా ఉన్న సింగరేణి స్థలంలో షెడ్లు . వేసుకోవడానికి అనుమతి ఇచ్చారని, ఇందుకోసం ఎమ్మెల్యే ఎంతో చొరవ చూపారు.అలాగే చౌరస్తాలో మరోవైపు ఉన్న దుకాణాలను సైతం తొలగించి నేపథ్యంలో కూడా,వ్యాపారులమైన మా అభ్యర్థన మేరకు మాకు తాత్కాలికంగా సెల్లు వేసుకోవడానికి ఎమ్మెల్యే చొరవ చూపారు. గోదావరిఖనిలో.. జరుగుతున్న చాలా రోడ్ల విస్తరణలో అలాగే చాలా చిరు వ్యాపారులకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారు.నూతన షాపుల నిర్మాణం పూర్తి అయిన తర్వాత,అందులో అదే గదులను కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఎందుకు ఎమ్మెల్యేకి చిరు వ్యాపారస్తుల తరఫునుండి, కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**- జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్**

మహబూబాబాద్, డిసెంబర్.24, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమర్థవంతంగా కేసుల పరిష్కారం అనే అంశంపై చర్చించారు. వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని పౌరసరఫరాల శాఖ, తూనికలు,కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే న్యాయం జరిగేందుకు జాతీయ వినియోగదారుల సంస్థ పనిచేస్తుందని, “డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్థవంతంగా కేసుల పరిష్కారం. అవుతుందని, డిజిటల్ న్యాయ వ్యవస్థలు సాంకేతికత మరియు వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంచి, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తూ న్యాయ రంగాన్ని రూపాంతరం చెందిస్తున్నాయన్నారు.

**డిజిటల్ న్యాయంలో సాంకేతికత పాత్ర...**

డిజిటల్ న్యాయం న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) మరియు ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (ఓసి ఆర్) వంటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుంటుంది.

ఈ సాంకేతికతలు కేసు నిర్వహణ, చట్టపరమైన పరిశోధన మరియు డాక్యుమెంటేషన్ను ఆటోమేట్ చేయడంలో సహాయపడతాయి, కేసు పరిష్కారానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఉదాహరణకు, %కూ×% సంభావ్య జాప్యాలను అంచనా వేయగలదు మరియు సంబంధిత తీర్పులను సంగ్రహించడం ద్వారా సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో న్యాయమూర్తులకు సహాయపడుతుందని అన్నారు.

**డిజిటల్ న్యాయ వ్యవస్థల ప్రయోజనాలు..**

. పెరిగిన సామర్థ్యండిజిటల్ సాధనాలు సాధారణ పనులను ఆటోమేట్ చేయడం ద్వారా కేసుల వేగవంతమైన ప్రాసెసింగ్ను సులభతరం చేస్తాయి, ఇది న్యాయ నిపుణులు మరింత సంక్లిష్టమైన సమస్యలపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. ఇది కేసులు పెండింగ్లను తగ్గించడానికి మరియు వేగవంతమైన పరిష్కారాలకు దారితీస్తుందని అన్నారు..

**యాక్సెసిబిలిటీ :**

వర్చువల్ కోర్టులు మరియు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తెస్తాయి. వ్యక్తులు ఎక్కడి నుండైనా కేసులు దాఖలు చేయవచ్చు, విచారణలకు హాజరు కావచ్చు మరియు చట్టపరమైన సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు, తద్వారా భౌగోళిక అడ్డంకులను తొలగించవచ్చని అన్నారు. పారదర్శకత :డిజిటల్ న్యాయం కోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం మరియు కేసు రికార్డులను డిజిటలైజేషన్ చేయడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ బహిరంగత న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు.. ఖర్చు-సమర్థత :భౌతిక మౌలిక సదుపాయాలు మరియు వ్యక్తిగత విచారణల అవసరాన్ని తగ్గించడం ద్వారా, డిజిటల్ న్యాయ వ్యవస్థలు కోర్టులు మరియు న్యాయవాదులకు ఒకే విధంగా కార్యాచరణ ఖర్చులను తగ్గించగలవని అన్నారు.కేసులను సమర్థవంతంగా,త్వరగా పరిష్కరించడానికి న్యాయ వ్యవస్థలో డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణ చాలా అవసరం. అధికార పరిధులు ఈ ఆవిష్కరణలను కొనసాగిస్తున్నందున, మరింత ప్రాప్యత, పారదర్శకత మరియు ప్రభావవంతమైన న్యాయ వ్యవస్థకు అవకాశం మరింతగా అందుబాటులోకి వస్తుందని డిజిటల్ న్యాయం యొక్క కొనసాగుతున్న పరిణామం చట్టం మరియు పాలన యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు ఇంజమూరి సుధాకర్, కల్లూరి ప్రభాకర్ రావు, తదితరులు వినియోగదారులను ఉద్దేశించి ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రమేష్, ఎల్డిఎం యాదగిరి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంద్ర, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సభ్యులు ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేటీకరణ కోసమే విద్యుత్ చట్ట సవరణ

**- విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి..**

**- ప్రజాసంఘాల నేతల డిమాండ్..**




మహబూబాబాద్, 24,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)పార్లమెంట్ సమావేశాల్లో దేశానికి అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలను బిజెపి ప్రభుత్వం ఆమోదముద్ర వేసుకున్నది ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించే ఈ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డిసెంబర్ 24 బుధవారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ సవరణ చట్టప్రతులను తగలబెట్టారు అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి వాటిని కార్పొరేట్లకు కట్టబెట్టుటకు బిజెపి ప్రభుత్వం పూనుకున్నదని ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ రద్దయి రైతులు పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యం కోల్పోతారు సబ్సిడీ మీద విద్యుత్ పొందుతున్న ఆసుపత్రులు విద్యాసంస్థలు సౌకర్యం కోల్పోతాయి కొత్త చట్టం ద్వారా విద్యుత్ లైన్ లను ప్రైవేటు కంపెనీలు వాడుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు నాలుగు లేబర్ కోడుల వల్ల కార్మికులు సమ్మె హక్కు కోల్పోయి వేతనాలు అడిగే శక్తి కోల్పోతారని అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని ఒక పథకంగా మార్చి గత ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు గాంధీజీ పేరు మార్చి ఉపాధికి దూరం చేశారని వారన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భద్రయ్య చందు మధు రజాక్ రాజేష్ దర్గేష్ రవీందర్ గడ్డం ఎల్లయ్య ఆవుల ఈరన్న వెంకన్న రాజు శ్రీను ముత్తయ్య శ్రావణ్ వెంకటేష్ ఆజాద్ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు.



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 24: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి ఈ క్రిస్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు ఏంజెల్ మరియు శాంటా క్లాజుల వేషధారణలో ముస్తాబై క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యేసుప్రభువు జన్మదినం ను పురస్కరించుకొని ప్రపంచమంతా ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారని, ఆ భగవంతుని ఆశీస్సులు మనపై ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మన దేశంలో అన్ని కులాలు మతాలు సమానమేనని, ప్రతి మతానికి సంబంధించిన పర్వదినం ఏదో ఒక సందేశాన్ని మనకు ఇస్తుంది, కాబట్టి మనమందరం మన పండుగలను గౌరవించుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. విద్యార్థులను ఏంజెల్ గా మరియు శాంటా క్లాజుల వేషధారణలో పంపించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# భూపాలపల్లి జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 24: ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

# కొడుగల్ గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ప్రారంభించిన సర్పంచి గోదల సాయి రెడ్డి




జడ్చర్ల డిసెంబర్ 24, (నిజం చెపుతాం) శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాలతో బెల్ స్టార్ మైక్రో ఫైనాన్స్ వారి సహకారంతో హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొడుగల్ గ్రామంలో గ్రామ సర్పంచి గోదల సాయి రెడ్డి, మరియు పంచాయతీ కార్యదర్శి బి. శ్రీశైలం, ఉప సర్పంచి ఆర్. రాజేష్ రెడ్డి, వార్డు సభ్యులు కలిసి కొడుగల్ గ్రామ పంచాయతీ ఆవరణం నందు రిబ్బన్ కట్ చేసి ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను ఉద్దేశించి గ్రామ సర్పంచి గోదల సాయి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని, గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా భవిష్యత్తులో మల్టీ స్పెషాలిటీ వైద్యులచే ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తాం తెలిపారు. ఈ క్యాంపులో ఉచితంగా మందులు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్ స్టార్ రీజనల్ మేనేజర్ రమేష్, బ్రాంచి మేనేజర్ శ్రీశైలం, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ రాజేందర్, రీజనల్ ట్రైనర్ యాదగిరి,సిబ్బంది ప్రదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి ఎన్నికైన వినోద్ కుమార్



జడ్చర్ల డిసెంబర్ 24, (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం కు చెందిన కాంగ్రెస్ పార్టీ టి.పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ గా రెండవసారి బుధవారం నియామకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువ అనుభవం ఉన్న వ్యక్తిగా చాలా సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తూ ఓ నిజమైన నాయకుడిగా ఆయన ఎన్నో పదవులు పొందినారు .ఖైరతాబాద్ నుంచి మరోసారి కాంగ్రెస్ పార్టీ తరఫున అబ్జర్వ్ గా ఆయనను నియమించడం జరిగింది.ఈ మేరకు టి.పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకితభావంతో పని చేసినందుకు తనకు కాంగ్రెస్ పార్టీ రెండవసారి ఖైరతాబాద్ అబ్జర్వర్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.

# క్రిస్టమస్ వేడుకను నిర్వహించిన ఎమ్మార్వో అజ్మీర కోమి.



వేలేర్ డిసెంబర్ 24(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో ఆజ్మీర కొమి క్రిస్టమస్ పండుగ సందర్భంగా క్రైస్తవ మతములోని ఘనమైన పండుగగా క్రిస్టమస్ పండుగ అని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలోని ఆర్ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ హేమ నాయక్, జిపిఓ రవి, కిరణ్, రికార్డ్ అసిస్టెంట్ వంశీ,కంప్యూటర్ ఆపరేటర్లు సుజాత,శంకర్, రోహన్,కుమార్, కనుకమ్మ, కాంగ్రెస్ సినియర్ నాయకులు లక్ష్మి నాయక్ పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య.




బయ్యారం:డిసెంబర్.24.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో క్రీస్తు ప్రార్ధన మందిరంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదలు తీసుకున్నారు.. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,విరబోయిన సంపత్ యాదవ్,వెంకటపతి,ఆర్ఐ లు సందీప్, ఉపేందర్,పగడాల శ్రీనివాస్,కత్తి రమేష్, వల్లల వెంకన్న,వజ్జ సమత, గణేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా నిలుస్తాం..

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి**



రామగుండం డిసెంబర్ 24, (నిజం న్యూస్)గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో..అక్రమంగా కూల్చివేత జరిగిన బాధిత సిరి శెట్టి జయసుధ మల్లేష్ కుటుంబాన్ని బుధవారం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు,వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పరామర్శించి,వారు చేస్తున్న శాంతియుత నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా..బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని అన్నారు. రామగుండంలో.. జరుగుతున్న అక్రమ కూల్చివేతలు అనధికార నిర్ణయాలతో రామగుండం పేరు ప్రతిష్టలు మసకబారాయని ఆయన అన్నారు.ప్రజా పాలన చేస్తున్నామని ఎమ్మెల్యే తన అనుచరులు గొప్పలు చెప్పుకుంటున్నారని,పేద ప్రజల ఇల్లు కూల్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.సిరి శెట్టి మల్లేశం కుటుంబానికి అన్ని విధాల అనుమతులు ఉండే.. మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో భాజాప్తా నిర్మించుకున్న ఇంటిని కొంతమంది నాయకుల కల్లు ఓర్వలేకనే.. అక్రమంగా కూల్చివేశారని, సంబంధిత నాయకులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూడు రోజులు గడుస్తున్నా బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోవడం విచారకరమని అన్నారు. న్యాయం చేసేంతవరకు ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని హరీష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..మాజీ కార్పొరేటర్లు రత్నాకర్, బొబ్బిలి సతీష్,బక్కీ కిషన్,రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి,బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి,యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్,శ్రీ హరి,బోట్ల పోషం,నీలం భిక్షపతి,నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్,గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్,యువరాజ్ నేత,ఉదయ్,శ్రీనివాస్ రావు,బొడ్డుపల్లి రాజు, మోబిన్,కొండ సురేష్, పోయిల రవి,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఇంటిముందు రభస

జడ్చర్ల డిసెంబర్ 24, (నిజం చెపుతాం)




మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి చేరిన తర్వాత అదే వార్డులో ఉంటున్న మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ చైర్మన్ కుటుంబంపై కక్షలు పెంచుకొని గతంలో చైర్మన్ వాహనం అద్దాలు పగలగొట్టారని ఇప్పుడు చైర్మన్ ఇంట్లో పెంచుకుంటున్న కుక్కకి విషం పెట్టి చంపారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ విషయంపై మాజీ ఎంపిటిసి లక్ష్మమ్మ చైర్మన్ ఇంటిపై గొడవకు దిగారు ఇరువర్గాల మధ్య గొడవలు జరిగాయి ఈ విషయంపై అక్కడ నివసిస్తున్న వారిని విచారించగా మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ కొడుకు శివ ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు అతనే చైర్మన్ మీద పగ పెంచుకొని రెహానా జనరల్ స్టోర్ లో ఎలుకలకు పెట్టే మందు కొనుగోలు చేసి తరువాత వివిఎన్ఆర్ చికెన్ సెంటర్లో చికెన్ తీసుకొని ఇంకా ముగ్గురు వ్యక్తులతో కలిసి మద్యం సేవించి చికెన్ లోవిషం కలిపి చైర్మన్ ఇంటి ముందు అక్కడక్కడ పెట్టారు విషం కలిపిన చికెన్ తిని కుక్క మరణించింది ఈ విషయం తెలుసుకున్న చైర్మన్ కుటుంబ సభ్యులు ఎంపీటీసీ లక్ష్మమ్మ పై గొడవకు దిగారు ఇది వర్గాలు మాట మాట పెంచుకొని గొడవ చేసుకున్నారు..

# హెూలీ వర్డ్స్ హైస్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



మహబూబాబాద్,24,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)స్థానిక హెూలీ వర్డ్స్ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్తేర్ జయశ్రీ ఇమ్మానుయేల్, మాట్లాడుతూ, యేసుక్రీస్తు ప్రభువారి జీవితం మరియు త్యాగం సమస్త మానవాళికి పాప విమోచన అని అన్నారు. విద్యార్థులందరూ యేసుక్రీస్తు ప్రభువును ఆదర్శంగా తీసుకొని, సత్యం, శీలం, సేవతో పరిశుద్ధంగా జీవించాలని సూచించారు అనంతరం చిన్నారులు క్రిస్మస్ గీతాలతో మరియు యేసుక్రీస్తు జనన నాటికతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, విద్యార్థులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనుదీప్, అభిషేక్, ఉదయశ్రీ, సాహితి, ఉపాధ్యాయ బృందం సభ్యులు వీరన్న, రవి, ఉష, స్వరూప, హసీనా, హైమావతి, యామిని, కృష్ణవేణి, ఐలయ్య, ఉమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న అభివృద్ధికి నోచుకోని ఇల్లంతకుంట మండలం

ఇల్లంతకుంట డిసెంబర్ 24(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అతిపెద్ద మండలం ఇల్లంతకుంట, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప అభివృద్ధికి నోచుకోవడం లేదు,మండల పరిధిలో ని గ్రామాలల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ కవ్వంపెల్లి సత్యనారాయణ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన పట్టించుకోకపోవడం చాలా బాధారకమని అన్నారు, ఇల్లంతకుంట నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి సరైన రోడ్లు లేక, గుంతలమయమై బస్ లో ప్రయాణం చేయడానికి ప్రజలు, మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు,జిల్లాలో అతిపెద్ద మండలమైన ఇల్లంతకుంట లో డిగ్రీ కళాశాల లేకపోవడం తో ఉన్నత చదువులు చదువుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలో ఆపేసి బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారు,క్రీడాకారులకు మండల స్థాయి క్రీడామైదానం మినీ స్టేడియం లేక క్రీడాకారులు,యువకులు,ఇబ్బందులకు. గురవుతున్నారు,మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.డిసెంబర్ 26 నుండి జనవరి 26వరకు నెల రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది,రాజకీయ పార్టీలకు,అతీతంగా,యువకులు, విద్యార్థులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.




# బకాయిలు వెంటనే చెల్లించాలి - ప్రభుత్వంపై పెన్షనర్ల ఆగ్రహం




**- మహబూబాబాద్‌లో రిటైర్డ్ ఉద్యోగుల ఒకరోజు నిరాహార దీక్ష**

మహబూబాబాద్,డిసెంబర్,24,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ( ఆర్ ఇ డబ్ల్యు ఏ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం మహబూబాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ నిరాహార దీక్షకు (ఆర్ ఇ డబ్ల్యు ఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్ నాయక్ దీక్షా శిబిరానికి హాజరైన అన్ని రాజకీయ, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల ప్రతినిధులను వేదికపైకి ఆహ్వానించారు దీక్షను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ౹40 సంవత్సరాలపాటు సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సుమారు 20 నెలలుగా ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను నిలిపివేయడం అత్యంత శోచనీయమని అన్నారు.

ఈ అంశాన్ని శాసనమండలిలో లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే తమ రాజకీయ పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు మైసా నాగయ్య మాట్లాడుతూ పెన్షన్ వ్యాలిడేషన్ పథకాన్ని ప్రభుత్వం చట్టం ద్వారా దొంగచాటుగా అమలు చేయడం ప్రమాదకరమని, దీని వల్ల భవిష్యత్తులో పెన్షనర్లకు పెన్షన్ వృద్ధి లేకుండా జీవితాంతం అదే పెన్షన్‌తో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షులు బద్రి నారాయణ మాట్లాడుతూ ౹ప్రభుత్వం ఇదే విధంగా నిర్లక్ష్యం కొనసాగిస్తే ప్రత్యక్ష ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కూడా వెనుకాడమని తీవ్ర హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమానికి సంఘీభావంగా

మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ డా. పాల్వాయి రామ్ మోహన్ రెడ్డి,సోమ గోవర్ధన్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రఫీ,టీఎన్జీవోస్ అధ్యక్షులు శ్రీనివాస్,

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ కుమార్,

టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ,భగత్ సింగ్ స్టడీ సర్కిల్ కళ్ళెం వీరారెడ్డి,జిటిఏ వాసుదేవ్,డిఎస్ఎఫ్ఐ సూర్యప్రకాష్,పోలీస్ శాఖ ప్రతినిధి సంజీవరెడ్డి,కెవిపిఎస్, ఏఐఎస్ఎఫ్, న్యూ డెమోక్రసీ ప్రతినిధులు,మరియు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తతే ఆయుధం




**- మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు రూరల్ సీఐ సర్వయ్య**

మహబూబాబాద్,24,డిసెంబర్,క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు అన్నారు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. లోన్ యాప్స్, బెట్టింగ్ యాప్స్ వాడటం వల్ల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరస్తుల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు పోలీస్, సీబీఐ అధికారులమని చెప్పుకుంటూ వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని, అలాంటి కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని తెలిపారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న సైబర్ నేర కేసులను ఉదాహరణగా వివరించారు ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్ఐ గంద్రాతి సతీష్, సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ పాల్గొన్నారు

# చైన్ స్నాచింగ్ కేసు చేదించిన వనపర్తి రూరల్ పోలీసులు

**- వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు**
**- మహిళల మెడలోని చైన్ దొంగల గుట్టు రట్టు!**
**- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక బృందాల వరుస చైన్ స్నాచింగ్ కేసులు చేధింపు**
**- ఒంటరి మహిళలే టార్గెట్**
**- వివరాలు వెల్లడించిన వనపర్తి డిఎస్పి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం)పక్క ప్రణాళికతో పకడ్బందీగా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు చాక్యచక్కంగా పట్టుకొని రిమాండ్ కు తరలించారు. బుధవారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలోని అమరచింత మండలం నాగల కడుమూరు గ్రామానికి చెందిన గట్టు వెంకటేష్, బండమీది రాజేష్, కురువ రాములు, డ్యాం వెంకటేష్, వెంకటేష్ బండమీది రాజేష్ అనే వ్యక్తులు ఒక ముఠా గ్యాంగ్ గా ఏర్పడి ఈనెల 17న వనపర్తి జిల్లా కేంద్రంలో సంచరిస్తూ జిల్లా సమీపంలోని లక్ష్మీ నరసింహ కాలనీలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో ఉన్న విలువైన బంగారు చైన్ ను బండమీది రాజేష్, కురువ రాములు అనే ఇద్దరు నిందితులు బైక్పై వచ్చి మెడలో బంగారు గొలుసు అపహరించుకొని పారిపోయారని బాధితులు ఈ విషయంపై వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఈ దొంగతనంతో పాటు గతంలో కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈ నిందితులపై నాలుగు చైన్ స్నాచింగ్ కేసులు నమోదు అయినట్లు డిఎస్పి వివరించారు. మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని నాగవరం గ్రామం సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా నేరస్తులు బైక్పై వచ్చారని ఆపడానికి పోలీసులు ప్రయత్నిస్తే పారిపోయే ప్రయత్నం చేయడంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే పట్టుకొని విచారించగా చైన్ స్నాచింగ్ దొంగతనం కేసులో పాల్గొన్న మరో ఇద్దరు నిందితుల పేర్లు తెలిపినట్లు డిఎస్పి వివరించారు. ఈ కేసుల్లో దాదాపు విలువైన ఆభరణాలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 40 లక్షల రూపాయల విలువ గల 10 గ్రాముల బంగారం, రెండు పల్సర్ ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో తో పాటు రెండు విలువైన కార్లు ఎస్, ప్రెస్సో కార్ తోపాటు మహేంద్ర ఎక్స్ యు వి కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు తగిన జాగ్రత్తతో ఒంటరిగా బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పీ వివరించారు. ఈ చైన్ స్నాచింగ్ దొంగలను అరెస్టు చేయడంలో వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తో పాటు ఎస్సై ట్రైనింగ్ ఎస్సై వేణుగోపాల్, వనపర్తి రూరల్ పోలీస్ కానిస్టేబుల్ నవీన్ కుమార్ గౌడ్, రాంగోపాల్ వర్మ, ఆంజనేయులు, రఫిక్, ప్రవీణ్ లను జ జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అభిమానిస్తూ రివార్డును అందజేసింది. దొంగతనాలపై పోలీసులు ఎప్పటికప్పుడు ఉక్కు పాదం మోపుతున్నారని ఇక్కడ కూడా ప్రజలు భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని చైన్ స్నాచింగ్ దొంగతనాలతో పాటు ఇతర అనేక నేరాలపై పోలీసులు ఎప్పటికప్పుడు కట్టిన చర్యలతో పాటు గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ వివరించారు. నిందితులను న్యాయమూర్తి ముందు హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు జైలుకు తరలించారు.



## ఇందిరమ్మ కాలనీ గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు:

తంగళ్ళపల్లి, డిసెంబర్ 24, (నిజం చెపుతాం ) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో పాస్టర్ గాబ్రియేలు ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇందిరమ్మా కాలనీ నూతన గ్రామ సర్పంచ్ గడ్డం రచన, మధుకర్ చోటు మరియు ఉపసర్పంచ్, పలువురు వార్డు మెంబర్లు. ఈ సందర్భంగా అతిధులుగా వచ్చిన నూతన పాలక వర్గాన్ని పాస్టర్ గబ్రియేలు, కీర్తన సన్మానించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి నాలుగు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక






ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 24..నిజం చెపుతాం న్యూస్..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మరోసారి రాష్ట్రవ్యాప్తంగా తన ప్రతిభను చాటుకుంది. కోనసీమ జిల్లా నుంచి నాలుగు విజ్ఞానశాస్త్ర ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు తెలిపారు.జాతీయ స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు వివరాలు1. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల %-% వన్నె చింతలపూడి ప్రాజెక్ట్ పేరు: మిషన్ ఫర్ అగ్రికల్చర్2.మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలప్రాజెక్ట్ పేరు: ఫుట్ ప్రెషర్ పవర్ జనరేషన్,3. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల %-% ఉ బలంకప్రాజెక్ట్ పేరు: సోలార్ బేస్డ్ పవర్ జనరేషన్ %-% సేవ్ స్కూల్స్4. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మున్సిపల్ ఉన్నత పాఠశాల, రామచంద్రాపురంప్రాజెక్ట్ పేరు: సుస్టైనబుల్ అగ్రికల్చర్ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అత్యధిక ప్రాజెక్టులు జాతీయ స్థాయికి సాధించిన జిల్లాగా అంబేద్కర్ కోనసీమ నిలవడం, అంతేకాకుండా వరుసగా రెండోసారి అత్యధిక ప్రాజెక్టులు గెలుచుకున్న జిల్లాగా కోనసీమ రికార్డు సృష్టించడం హర్షణీయమని విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టుల ఎంపికలో కీలక పాత్ర పోషించి, కార్యక్రమాన్ని చక్కగా, సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలోవిద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని జాతీయస్థాయిలో కూడా సత్తా చాటతారని డీఈవో నాగేశ్వరావు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ అపూర్వ విజయానికి గాను జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ కూడా తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ విజయాలు విద్యార్థుల సృజనాత్మకతకు, ఉపాధ్యాయుల అంకితభావానికి, జిల్లా విద్యాశాఖ సమిష్టి కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయని అధికారులు తెలిపారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

నిజం చెపుతాం న్యూస్ అనపర్తి డిసెంబర్ 24 : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, క్షమాగుణం, సేవాభావం ప్రతి ఒక్కరి జీవితంలో నిత్యం నిలవాలని ఆకాంక్షించారు. ఈ విలువలు సమాజాన్ని మరింత శాంతియుతంగా, సౌహార్దభరితంగా మారుస్తాయని పేర్కొన్నారు. అలాగే ఈ క్రిస్మస్ పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, నూతన ఉత్తేజం, ఆనందం మరియు విజయాలను తీసుకురావాలని ఆయన తన సందేశంలో తెలిపారు.

## నారాయణ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

**- వివిధ వేషధారణలో అలరించిన చిన్నారులు**

అనపర్తి డిసెంబర్ 24 (నిజం చెపుతాం న్యూస్)ప్రపంచానికి ప్రేమ, శాంతి సందేశాన్ని అందించిన క్రీస్తు జన్మదినం క్రిస్మస్‌ను ఏ జి ఏమ్ షేక్ అలీషా ఆధ్వర్యంలో నారాయణ స్కూల్‌లో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు దేవదూతలు, శాంతాక్లాజ్, మేరీ, జోసెఫ్ వేషధారణల్లో సందడి చేసి అందరినీ ఆకట్టుకున్నారు.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన పాటలు, వినిపించిన సూక్తులు ప్రేక్షకులను ఎంతగానో అలరించడంతో స్కూల్ ప్రాంగణం కరతాళధ్వనులతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ నందకుమార్ మాట్లాడుతూ, పిల్లలు క్రీస్తు చూపిన మార్గంలో నడిచి, అందరి పట్ల ప్రేమ, సహనం, మానవత్వం పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు



## జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి

బిక్కవోలు డిశంబర్ 24(నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన కుటమి నాయకులు,సొసైటీ చైర్మన్ నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి తూర్పుగోదావరి జిల్లా పార్లమెంటరీ పార్టీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు.పార్టీ అధిష్టానం ఆయనపై ఉంచిన నమ్మకానికి గుర్తుగా ఈ కీలక బాధ్యత అప్పగించడంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ పదవి తనకు వరించేందుకు విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి,అలాగే నియామకాన్ని ఆమోదించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సుబ్బారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అభివృద్ధి, కేడర్ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు వెంకటసుబ్బారెడ్డిని ఘనంగా అభినందించారు.జిల్లా స్థాయిలో గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చిన ఈ నియామకం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# నేరాల అదుపులో వనపర్తి జిల్లా పోలీసు భేష్



**- నేరాలపై ఉక్కుపాదం శాంతి భద్రతల్లో వనపర్తి పోలీసుల ఘన విజయం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**- నేరాల నియంత్రణలో స్పష్టమైన తగ్గుదల ప్రజల భద్రతే మా ప్రథమ లక్ష్యం**

**- జిల్లాలో తగ్గిన రోడ్డు ప్రమాదాలు,నేరాలు ఎస్పీ**

**- వార్షిక పత్రికా సమావేశంలో 2024--2025 గణాంకాలు విడుదల చేసిన జిల్లా ఎస్పీ**

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం)నేరాలు, రోడ్డుప్రమాదాలు, నియంత్రించడంలో వనపర్తి జిల్లా పోలీసులు విజయం సాధించారని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్ వార్షిక సమావేశం ద్వారా వనపర్తి జిల్లా వార్షిక నివేదికను ఎస్పీ మేడం ప్రకటించారు.గత ఏడాది కన్న ప్రస్తుత సంవత్సరంలో నేరాల సంఖ్య ఘననీయంగా తగ్గిందని ఇందులో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, మహిళలపై దాడులు, చైన్ స్నాచింగ్ లు నియంత్రించడంలో వనపర్తి జిల్లా పోలీసులు ముందున్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని ఎస్పీ మేడం వార్షిక సమావేశంలో తెలిపారు.2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ స్నేహపూరిక పోలీసు విధానాన్ని అవలంబిస్తూ వనపర్తి జిల్లా పోలీసు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పారదరశకంగా పనిచేస్తూ ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తామని తెలుపుతూ జిల్లా పోలీసుశాఖ తరపున జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ గారు జిల్లా ప్రజలకు, పత్రిక మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియాయజేశారు.

## మోడరన్ జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షల సన్నద్ధతపై సమీక్షా సమావేశం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 24..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం పట్టణం మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో మోడరన్ అధినేత డాక్టర్ లయిన్ జి. వి రావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల సన్నద్ధతపై ఈ సమావేశం గత 18 రోజులుగా సెక్షన్ వారీగా నిర్వహిస్తున్నట్లు రావు తెలిపారు.బుధవారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ... మోడరన్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి,సిఇసి గ్రూప్ విద్యార్థులు సుమారు 950 మంది అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.18 సెక్షన్ల ద్వారా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో వీరికి బోధన చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ఫిబ్రవరిలో పబ్లిక్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో తల్లిదండ్రుల సహకారం కూడా క్రియాశీలకమని వ్యాఖ్యానించారు. ఇప్పటినుండి ప్రతిరోజు చాలా విలువైనదని, ఆరోగ్య పరిరక్షణ,సమయపాలనపై దృష్టి పెట్టి విద్యార్థులు ప్రిపరేషన్ కొనసాగించాలని కోరారు. ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ నందు



అత్యుత్తమ మార్కులు సాధించడమే కాక, జేఈఈ, నీట్,ఈఏపీ సెట్ లో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ.... పబ్లిక్ పరీక్షలకు ముందుగా స్కీం పరీక్షలు, ప్రీ పబ్లిక్ పరీక్షలను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తమ కళాశాలలో ప్రాక్టికల్స్ ప్రిపరేషన్ కి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్,మోడరన్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మతసామరస్యం కాపాడాలి!

**బిప్రజా సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్.**

పిఠాపురం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 24 మతసామరస్యం కాపాడాలని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం గొల్లప్రోలు పట్టణంలో కొత్తపేటలో గల చర్చలను సందర్శించి అక్కడ పాస్టర్లను వివాదానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిమ ప్రార్థనా మందిరం పాస్టర్ తమ్మిశెట్టి రాజబాబు, లిటిల్ ఫ్లాక్ పెంతుకోస్తు సంఘం పాస్టర్ ఇజ్రాయిల్ రాజు మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా ఇక్కడ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ, చర్చిలు నిర్మించుకుని 25 ఏళ్లు పైబడి ప్రార్థనలు నిర్వహించుకోవడం జరుగుతుందని, ఒక సంఘంలో వందమంది మరో సంఘంలో 85 మంది సభ్యులు కలిగి ఉన్నామని తెలిపారు. ఇన్నేళ్లుగా ఎన్నడూ కూడా ఎటువంటి సమస్యలు తలెత్తలేదని తెలిపారు. మా ఏరియాలో పదిమంది ఈ మధ్యకాలంలో తమపై లేనిపోని ఆరోపణలతో అధికారులకు ఫిర్యాదులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. సౌండ్ బాక్స్ ల వల్ల ఇబ్బంది కలుగుతుందని మొదట ఫిర్యాదు చేయగా సౌండ్ బాక్సులు తీసివేసి ప్రార్థన నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అయినా కూడ కావాలని చర్చి లేకుండా చేయాలని, అనుమతులు లేవంటూ కొత్తగా గొడవలు సృష్టిస్తున్నారని తెలిపారు. వీరికి ఆర్ఎస్ఎస్, హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు తోడై చర్చ్ ప్రార్థనలు నిలిపివేయాలని బయట గ్రామాల వారిని తీసుకొచ్చి గొడవలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మెజారిటీ మత సంఘాలైన ఆర్.ఎస్.ఎస్. హిందూ ధర్మ రక్షా సమితి ఒత్తిడికి తల ఒగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజా సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వానికి మతం లేదని ప్రభుత్వం దృష్టిలో అన్ని మతాలు సమానమేనని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం మత సామరస్యానికి పెట్టింది పేరు అని తెలిపారు. ఇక్కడ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అంతా అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉంటారని పేర్కొన్నారు. అన్నదమ్ముల్లా ఉన్న హిందూ, క్రిస్టియన్ల మధ్య తగువులు పెట్టడం కోసం , మత సామరస్యాన్ని దెబ్బ తీసేందుకు ఆర్ఎస్ఎస్, హిందూ ధర్మ సమితి సభ్యులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే చర్చి తొలగించాలని ఆందోళన చేపట్టారని గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి వ్యక్తి ఆత్మ ప్రబోధానుసారం నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు, ఆచరించే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు కలిగి ఉన్నారని ఇది అన్ని మతాల వారికి ఒకే రకంగా వర్తింప చేయాలని అన్నారు. ఎప్పటినుంచో ఉన్న చర్చలకు అనుమతులు అడుగుతున్న అధికారులు, సంఘాల నాయకులు ఎప్పటినుంచో వున్న గుళ్ళు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గుళ్ళు ఆలయాలకు అనుమతులు అడగ గలరా అని ప్రశ్నించారు. ప్రజలు తమకు ఇష్టమైన చర్చిలు, గుళ్ళు ఏర్పాటు చేసుకున్నారని ఇప్పుడు అనుమతుల పేరుతో వేధించడం సరైన విధానం కాదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే వాటికి అన్ని మతాల వారికి నిబంధనలు రూపొందించి అమలు చేయాలని కోరారు. లేదు పాత వాటికి కూడా వర్తింప చేయాలనుకుంటే అందరికీ ఒకే రకమైన నిబంధనలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య మతం పేరుతో రాజకీయాలు చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని కట్టడి చేయాలని కోరారు. మత సామరస్యాన్ని కాపడటానికి అవసరమైన అన్ని చర్యలను జిల్లా అధికార యంత్రాంగం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమేళ్ళ శ్రీ భాస్కరాచార్యులు, సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గొడుగు సత్యనారాయణ, పి.వి రావు మాల మహానాడు జిల్లా కార్యదర్శి కొంగు నూకరాజు, బహుజన సమాజ్ పార్టీ( బీఎస్పీ) నియోజకవర్గ ఇన్చార్జ్ ఖండవల్లి లోవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల సింహాచలం, కెవిపిఎస్ నాయకులు ఫెడ్రిక్, మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి థామస్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజంలోని సమస్యలకు పరిష్కారం







**- ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి.**

కాకినాడ, డిసెంబర్ 24 (నిజం ప్రతినిధి):శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తేనే సమాజంలోని సమస్యలకు సరియైన పరిష్కారం లభిస్తుందని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి గోపి మూర్తి అన్నారు.జనవిజ్ఞాన వేదిక(జెవివి) ఆధ్వర్యం లో కాకినాడలోని జెఎన్టియుకె యూనివర్సిటీలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు కార్యక్రమం జెవివి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బి.గోపి మూర్తి మాట్లాడుతూ శాస్త్ర-సాంకేతిక రంగాలలో సాగించిన ప్రగతి ఫలాలు సామాన్య ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని అన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె యస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ ఏర్పాట్లు లక్ష్యంగా గత 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మూఢవిశ్వాసాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, అందరికీ విద్య, నాణ్యమైన వైద్యం కోసం జెవివి బహుళ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో భావితరాలకు ఉన్నతమైన, అభివృద్ధికర సమాజాన్ని అందించేందుకు సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందింపజేసేందుకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని లక్ష్మణరావు వివరించారు. ఈ కార్యక్రమంలో చెకుముకి సంబరాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్-కాకినాడ సీ పోర్ట్ ఎం మురళీధర్, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వంశీకృష్ణ,రాష్ట్ర చెకుముకి కన్వీనర్ కే ఎం ఎం ఆర్ ప్రసాద్,యుటిఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ, జెవివి రాష్ట్ర నాయకులు జిఎస్ హెచ్ పీ వర్మ, జి మురళీధర్,కె త్రిమూర్తులు రెడ్డి, కె శ్రీనివాస్,జి నిర్మల,జెవివి జిల్లా నాయకులు వి.రామారావు,వి సత్యనారాయణ రెడ్డి,మేకా సుబ్బారావు,దాడి పద్మనాభం, పద్మావతి, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి చెకుముకిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు వీరే!..**

కాకినాడలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విభాగాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులు హాజరయ్యారనీ, విద్యార్థులకు ప్రయోగాల రౌండ్, క్విజ్,విజువల్ రౌండ్,రాత పరీక్ష నిర్వహించినట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ ప్రకటించారు. ఈ సంబరాలలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలువగా, శ్రీ నరసింహ గవర్నమెంట్ హై స్కూల్ (గుంటూరు) ద్వితీయ,జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ బుదిరెడ్డిపల్లి( శ్రీ సత్య సాయి జిల్లా)తృతీయ స్థానంలో నిలిచాయి.అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ది ఎతేనా స్కూల్ (కర్నూలు) ప్రథమ స్థానంలో నిలవగా, శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (వైయస్సార్ కడప) ద్వితీయ, ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ (గంగరాజు నగర్, కాకినాడ) తృతీయ స్థానాలు సాధించాయి.రాష్ట్ర స్థాయి లో ప్రథమ , ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు,అభినందన సర్టిఫికెట్లను అందచేశారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి చెకుముకి లో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులందరికీ, మరియు పాఠశాలలకు సర్టిఫికెట్ మెమొంటోలను ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి, జెవి వి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, డిఇఓ పి.రమేశ్ తదితరుల చేతుల మీదుగా అందజేశారు.

# కాయ రాజా కాయి

**- విశాఖలో స్థానిక ఎమ్మెల్యే సాక్షిగా నడుస్తున్న పేకాట స్థావరాలు...**




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):విశాఖపట్నం లో ఒక ఎమ్మెల్యే సాక్షి గా పేకాట స్థావరాలు నెలకొల్పిన సంఘటన చోటుచేసుకొంది.విశాఖ కు వచ్చిన మరో పెద్ద కంపెనీ పేకాటకు అడ్డాగా మారి, కంపెనీ ఒకరి ఆధ్వర్యంలో భారీ ఎత్తున పేకాట నిర్వహణ జరుగుతుంది.స్థానిక ఎమ్మెల్యే అండదండలతో రూ. క్ోట్లలో పేకాట క్లబ్ నిర్వహిస్తున్నారు. డబ్బులు కౌంట్ చేసేందుకు పేకాట శిబిరం వద్ద డబ్బుల కౌంటింగ్ మేసిన్లు పాలపరిచారు.మంగమారి పేట వద్ద రిసార్ట్ లో విచ్చలవిడిగా జూదంవిచ్చల విడిగా సాగుతున్న పోలీస్ సాకాకు కానరాలేదు.ఇటువంటి ఎమ్మెల్యే లాంటి ఆణిముత్యం జిల్లాకు ఒక్కరు ఉంటే చాలని, ఉమ్మడి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు ఆస్కారం ఉ ంటుందని జిల్లా ప్రజలు ఏద్దేవా చేస్తున్నారు.పోలీసులకు బయపడి వంకలలో, చీకి చెట్ల లో భయం, భయం గా పేకాట ఆదే అవసరం ఉండదు అంటు జూదగాళ్లు తయారవుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ఇటువంటి ఆగాయిత్యాలకు ప్రజలు పాల్పడి, కుటుంబాలు ఛిద్రం అయ్యి,విధిలపాలు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**-పశువైద్యాధికారి భాస్కర్,సర్పంచ్ రత్నమాల**



రాజపేట,డిసెంబర్24 (నిజంచెపుతాం) గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెలు మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి కటకం భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని బసంతాపురం గ్రామంలో సర్పంచ్ నిండు రత్నమాల సత్తిరెడ్డితో కలసి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మెందుభాస్కర్ రెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా నివాసంలో కుంకుమ అర్చన కోటి సహస్ర దిపారాధన కార్యక్రమం



ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 24(నిజం చెపుతాం) లలిత సహస్ర నామ పారాయణం, తమ స్వగృహంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొడిత్యాల పద్మ పుట్టినరోజు ఎంతో ఘనంగా తమ స్వగృహంలో జరుపుకున్నారు ఈ సందర్భంగా నరేందర్ గుప్తా మాట్లాడుతూ ఇంత ఘనంగా బంధువుల మధ్య కుంకుమ అర్చన జరుపడం భక్తి శ్రద్దలతో దీపారాధన చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమం లో బంధువులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# వార్డు సభ్యులను సన్మానించిన తుంగ వేణు



రాజపేట,డిసెంబర్ 24(నిజంచెపుతాం) మండలం రఘునాథపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తుంగ అక్షయ్ కుమార్,తుంగ సతీష్ లను అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తుంగ వేణు, ఉపాధ్యక్షుడు తుంగ రవీందర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు కుడుదుల రాజు,పులి నవీన్, తుంగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచులకు సమస్యలు స్వాగతం..

**-గెలిచే వరకు ఓ లెక్క గెలిచాక మరో లెక్క**
**-నిధులు లేక పంచాయతీల వెలవెల**
**-అప్పులతో నెట్టుకొస్తున్న కార్యదర్శులు**




భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24 (నిజం చెపుతాం):- రాష్ట్ర వ్యాప్తంగా కొత్త సర్పంచులు కొలువుదీరారు. 22 నెలలుగా గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ పాలకమండలి లేకపోవడంతో సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకపోయాయి. సమస్యలు కొత్త సర్పంచులకు స్వాగతం పలుకుతున్నాయి. పాలకమండలి లేని కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావలసన అభివృద్ధి నిధులు రాకపోవడంతో పంచాయతీలు నిధుల లేమితో వెలవెలబోతున్నాయి. వీధిలైట్లు, మురికి కాలువలు, తాగునీరు వంటి కనీస అవసరాల నిర్వహణ కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి అభివృద్ధి చేసిన బకాయిలు కొత్త సర్పంచుల రాక కోసం ఎదురుచూస్తున్నాయి. 2024 ఫిబ్రవరిలో పంచాయతీ సర్పంచ్ లు పదవీకాలం ముగిసింది. గత సర్పంచులు చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు పంచాయతీ భవన నిర్మాణాలుకు రావాల్సిన బిల్లులు పెండింగ్లోనే ఉన్నాయి. ఎంబి రికార్డులు చేయించుకుని నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారుల పాలనలో పంచాయతీ కార్యదర్శులు కనీస అవసరాల కోసం ఒక్కో మేజర్ గ్రామపంచాయతీ అయితే రూ.5 లక్షలు, చిన్న పంచాయతీలో 3లక్షలు చొప్పున అప్పులు చేసి నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. వీటికి తోడు కులగణన సర్వే పత్రాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ చేసిన వారికి ఇవ్వాల్సిన డబ్బులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల వంటి పథకాలలో లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహించిన గ్రామసభల ఖర్చులు, ఇటీవల నిర్వహించిన ఎన్నికల నిర్వహణ ఖర్చులు పంచాయతీ కార్యదర్శులకు ఒక్క రూపాయి ఇవ్వని పరిస్థితి నెలకొంది. మాజీ సర్పంచులు అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పంచాయతీలకు కొత్త పాలకమడలి లేని కారణంగా నిధులు రాలేదు. 2024 నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్రాల నుంచి గ్రామ అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు రావలసి ఉంది. 2024 ఫిబ్రవరిలో పంచాయతీ సర్పంచ్లు పదవీకాలం ముగిసింది. సకాలంలో ఎన్నికలు నిర్వహించని కారణంగా రెండు సంవత్సరాల అభివృద్ధి నిధులు ఆగిపోయాయి. 2024 ఆర్థిక సంవత్సరం అభివృద్ధి వృద్ధి నిధులను డిసెంబర్ లో, 2025 నిధులను సెప్టెంబర్ లో రూ.548.28 కోట్లు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం గ్రామపంచాయతీ ఖాతాల్లో ఒక రూపాయి జమ చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం ఆ నిధులు విడుదల చేసినా గత బకాయిలకే సరిపోని పరిస్థితి నెలకొంది. కొత్త సర్పంచులు నిధుల లేమితో ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి నెలకొంది. సర్పంచ్ లకు పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గెలవడం కోసం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చి కొత్త హామీలను నెరవేర్చాల్సి ఉంది. కొత్త సర్పంచ్లకు ట్రాక్టర్ కిస్తీలు, కరెంటు బిల్లులు, పెండింగ్ బిల్లులు, ట్రాక్టర్ డీజిల్ వంటి సమస్యలు ఇబ్బందులు పెట్టనున్నాయి. గెలవడం కోసం అప్పులు తెచ్చి ఖర్చులు పెట్టిన కొత్త సర్పంచులు పదవులను కాపాడుకోవడం కోసం, ప్రజలకిచ్చిన హామీని నెరవేర్చడం కోసం ఎంతమంది అప్పులపాలు కానున్నారో వేచి చూడాల్సిందే..

# మునుగోడు క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత




మునుగోడు డిసెంబర్ 24 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామనికి చెందిన ముడిగె సరిత, దాసరి సింధు, దాసరి రాజేశ్వరి, ముడిగె నాగలక్ష్మి, బేరి అశ్వినిలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను నూతన సర్పంచ్ కదిరి లింగయ్య అందజేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో తాసిల్దార్ నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, ఉప సర్పంచ్ వనం అమరావతి, జెనిగల సైదులు, బొడ్డు శంకరయ్య ఊడు గుండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ సాధన స్కూల్ విద్యార్థికి ప్రథమ స్థానం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్24(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండ మండలంలోని నిర్వహించిన 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో సైన్స్ ఫెయిర్ లో ఏడు అంశాలలో ఒకటైన గణిత నమూనా అంశానికి ప్రథమ బహుమతి వచ్చి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైందని ఈ ప్రథమ బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ,జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి,ఏడీ.ప్రశాంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు అని పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అయిన జిట్ట సంగీత ప్రథమ బహుమతికి ఎంపికైన ప్రయోగం నో యువర్ హైట్ మీ ఎత్తు తెలుసుకో దీనిని ప్రదర్శించిన విద్యార్థి ఏ.శశాంక్ రెడ్డి 9వ తరగతి గైడ్ టీచర్ ఎం.వెంకటరెడ్డి గణిత ఉపాధ్యాయుడు వీరి ఇద్దరిని పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి,స్వప్న,భవాని,సల్మా తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి ఒక వరం




మునుగోడు డిసెంబర్ 24 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్లు గ్రామనికి చెందిన మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు తాసిల్దార్ నేలపట్ల నరేష్, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కులను కొరటికల్ గ్రామానికి చెందిన గడ్డం అలివేలు, సిరిగమల్ల జానకి గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి చేతుల మీదుగా చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది...

# సర్పంచ్ యెర్ర సోమిరెడ్డిని సన్మానించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 24(నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన ఎర్ర సోమిరెడ్డిని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారిని సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదర్శ రైతులు వ్యవస్థని పునరుద్దరించాలి

**- రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి.**



హైదరాబాద్, డిసెంబర్ 24/నిజం చెపుతాం న్యూస్:రాష్ట్రంలో ఆదర్శ రైతు వ్యవస్థను మళ్లీ పునరుద్దరించాలని రైతు కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గతంలోనే ఈ అంశం ప్రభుత్వం దృష్టిలో పెట్టిన విషయం తెలిసిందే. ఐతే గ్రామాల్లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వానికి వారధిగా ఆదర్శ రైతులు పనిచేసే అవకాశం ఉ ంటుందని, వ్యవసాయ అధికారులకు సపోర్ట్ గా ఆదర్శ రైతు వ్యవస్థ పనిచేస్తుందని ఇవాళ మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు లేఖ రాశారు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. అంతేకాదు ప్రభుత్వ కార్యక్రమాలు రైతులకు చేరడంలో ఆదర్శ రైతులు కీలకంగా పనిచేస్తారని వివరించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, ఆదర్శ రైతు వ్యవస్థ ను తిరిగి ప్రారంభించడం ద్వారా రైతన్నలకు మరింత ప్రభుత్వ ఆలోచన విధానం, పథకాలు తెలుస్తాయని వివరించారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేసింది. ఇప్పటికే రైతు సంఘాలు, ఆదర్శ రైతులు సైతం ఎలాంటి గౌరవ వేతనం కూడా లేకుండా సేవ చేయడానికి ముందుకు వచ్చినట్లు కమిషన్ తన లేఖలో వివరించింది. ఆదర్శ రైతు వ్యవస్థ పై రానున్న అసెంబ్లీ సమావేశంలో చర్చించి ఆమెదించేలా చేయాలని ప్రభుత్వానికి కమిషన్ .లేఖ ద్వారా వివరించింది. దీనిపై ఈరోజు సచివాలయంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సీఎంవో సెక్రెటరీ శేషాద్రి లను కలిసి వివరించారు. వీరిని కలిసిన వారిలో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తోపాటు కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భూమి సునీల్ వున్నారు.